


## బాలసముద్రం యూనిట్ ను వేస్ట్ టు ఎనర్జీ పార్క్ గా తీర్చిదిద్దండి..

పార్క్ లలో కంపోస్ట్ విక్రయాలు నిర్వహించాలి..

విక్రయించిన బోండాలను నేరుగా యూనిట్ కి అందజేయాలి..

నగర మేయర్ గుండు సుధారాణి




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 09, మార్చి 2026 16 పేజీలు


# రెవెన్యూ శాఖలో మహా.. మాయాజాలం!




ఇంటి దొంగల వేట మొదలైనట్టేనా..?

కాళేశ్వరం పహణీల అదృశ్యంపై ముదురుతున్న మిస్టరీ..!

భద్రం..అభద్రం వెనుక పాత్రదారి సూత్రదారి అతనేనా..?

ఇంటి గుట్టు రట్టు చేయాలంటున్న బాధితులు...

పహణీల అదృశ్యంపై జిల్లా కలెక్టర్ సీరియస్...!

**మహదేవపూర్, మార్చి 8, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో ఏళ్ల తరబడి తిష్టవేసిన అక్రమాలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందా..? సామాన్యుల భూములకు రక్షణగా ఉండాల్సిన పహణీలు మాయమవుతుంటే.. ఆ 'మహ' దొంగలు ఎవరో తేల్చాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై పడింది. ముఖ్యంగా కాళేశ్వరం భూములకు సంబంధించిన రికార్డుల తారుమారు వ్యవహారం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

– ఆ 'మహ' దొంగ అతడేనా..?

ప్రభుత్వ రాకార్డుల్లో అగ్నిపరీక్ష ఎదురవుతోంది. పహణీలను మాయం చేయడంలో ఆరితేరిన ఒక 'మహ'దొంగ హస్తం దీని వెనుక ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. లోపాయికారీ ఒప్పందాలతో, తెర వెనుక చక్రం తిప్పుతూ రికార్డులను మాయం చేసిన ఆ 'సూత్రధారి' ఎవరో అధికారులకు తెలియని కాదనేది ప్రజల్లో గుసగుసలు. కానీ ఇప్పటి వరకు సాగుతున్న మౌనం వెనుక అసలు మరమ్మమెంటో అర్థం కాక బాధితులు తలలు పట్టుకుంటున్నారు.

2 లో..



2 లో..



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్,చాహత్ బజ్‌పాయి

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కాజీపేట్ మార్చి08(ప్రభాతవార్త) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్‌ఐటీ) వరంగల్ మహిళా సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బోస్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.



2 లో..

## సంచలనాలను సృష్టిస్తున్న మహిళలు

సంఖ్యా శాస్త్రం లో 8 అత్యంత శక్తివంతమైన అంకె

చైనీస్ సంస్కృతిలో 8 ని లక్కీ నంబర్‌గా భావిస్తారు

2026 ను అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరంగా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి

మహిళలకు ఘన సన్మానం

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ ప్రతినిధి ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకోవడంతో మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆదివారం సెలవు రావడంతో ముందస్తుగానే శనివారం పలుచోట్ల సన్మాన కార్యక్రమాలను

## రెవెన్యూ శాఖలో 'మహా' మాయాజాలం..!

### మొదటి పేజీ తరువాయి..

**-ఇంటి గుట్టు రట్టు చేయాల్సిందే..!**

'కంచే చేను మేసిన చందంగా' శాఖలోని కొందరు ఉద్యోగులే ఈ అక్రమాలకు బాటలు వేస్తున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం పహణీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, రికార్డులను తారుమారు చేసిన ఆ ఉద్యోగుల చిట్టా ఇప్పుడు కలెక్టర్ టేబుల్ పైకి చేరినట్లు సమాచారం. నాడు విధుల్లో ఉన్నవారెవరు..? ఏ ప్రాతిపదికన రికార్డులు మార్చారు..? అనే కోణంలో ఆరా తీస్తే అసలు నిజాలు బయటపడతాయని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

**-భద్రమా..అభద్రమా..?**

రెవెన్యూ రికార్డులు భద్రత ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది, పాత్రధారులు ఒకరైతే, వారిని నడిపించే సూత్రధారి మరొకరు అన్నట్లుగా సాగుతున్న ఈ వ్యవహారంలో.. ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరుపుతారా..? లేక ఎప్పటిలాగే ఫైళ్లు దుమ్ము పట్టిపోతాయా..? అని జనం ఎదురుచూస్తున్నారు.

**-కలెక్టర్ యాక్షన్ ప్లాన్..వేటు తప్పదా..?**

జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అంతర్గత విచారణకు ఆదేశించినట్లు వార్తలు విన వస్తున్నాయి. రికార్డుల మాయం వెనుక ఉన్న 'ఇంటి దొంగల'పై వేటు వేయడం ద్వారా శాఖలో ప్రక్షాళన మొదలుపెట్టాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం, అక్రమార్కుల గుండెల్లో ఇప్పుడు కలెక్టర్ తీసుకునే నిర్ణయం రైళ్లు పరిగెత్తిస్తోంది. చివరికి, సామాన్యుడి భూమికి భరోసా దక్కుతుందో లేదో తెలియాలంటే ఉన్నతాధికారులు ఈ గూడుపుఠాణిని బట్టబయలు చేయాల్సిందే మరి..!

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మొదటి పేజీ తరువాయి..

అకాడెమియా, సమాజంలో మహిళల సాధనలను,సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని, నిర్వహించారు. కార్యక్రమం మహిళా సెల్ చైర్పర్సన్ ప్రొఫెసర్ ప్రియాంక చావ్లా స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మహిళల సాధికారతకు అనుకూలమైన సహకార వాతావరణాన్ని విద్యా, వృత్తి రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్, చాహత్ బజ్‌పాయి, ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధిహాజరయ్యారు. ముఖ్య అతిథి, చాహత్ బజ్‌పాయి మాట్లాడుతూ మహిళా సాధికారత, నాయకత్వం, సమాన అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. సమానత్వం అభివృద్ధికి దారితీసే సమాజ నిర్మాణానికి సమిష్టి దృష్టి అవసరమని ఆమె పేర్కొన్నారు. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్, బిద్యాధర్ సుబుద్ధి మాట్లాడుతూ విద్య, పరిశోధన ఆవిష్కరణలలో మహిళల కీలక పాత్రను ప్రస్తావించారు. మహిళలకు సహచరులు విద్యార్థులు అత్యున్నత గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని, సమానత్వం అభివృద్ధి లక్ష్యాలతో కూడిన సమగ్ర విద్యా వాతావరణాన్ని, పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. కార్యక్రమం సందర్భంగా డైరెక్టర్, ముఖ్య అతిథిని సన్మానించారు. సంస్థలో 25 సంవత్సరాల సేవ పూర్తి చేసిన మహిళా అధ్యాపకులను వారి విశిష్ట సేవలకు గుర్తింపుగా సన్మానించారు. ఈ వేడుకలో విద్యార్థులు నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యకలాపాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదనంగా మహిళాఅధ్యాపకులందరికీ వారి సేవలకు కృతజ్ఞతగా గుర్తింపుగా స్మారక చిహ్నాలు అందజేశారు. చివరగా ఐసీసీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్, ప్రాతి వెంకట శ్రీలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

## సంచలనాలను సృష్టిస్తున్న మహిళలు

### మొదటి పేజీ తరువాయి..

చేపట్టారు. మహిళల త్యాగాలను గుర్తు చేశారు. సమాజంలో, కుటుంబ పోషణలో వారు నిర్వహిస్తున్న పాత్ర చేస్తున్న త్యాగాలను గుర్తు చేస్తూ అభినందించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు సన్మాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు విశ్వవ్యాప్తంగా ముందు వరుసలో నిలుస్తున్నారు. ఏ రంగంలో చూసిన వారిదే అగ్ర భాగం కనిపిస్తుంది. వ్యవసాయ రంగం మొదలుకొని విద్యా, వైద్య, వ్యాపార రంగాలతో పాటు రాజకీయ రంగంలో కూడా పురుషులను దాటివేసి ముందు వరుసలో నిలుస్తున్నారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమకు ఎవరు సాటి లేరని నిరూపించుకుంటున్నారు. వ్యాపార, క్రీడా రంగాల్లో వెనుకబడిన మహిళలు నేడు అగ్రభాగంలో నిలుస్తున్నారు. స్త్రీ సామర్థం తక్కువేమి కాదంటూ ప్రతిచోట వెలుతురై వెల్లివిరుస్తున్నారు. మహిళా కండక్టర్లుగా, సినీ యాక్టర్లుగా, సంగీత విద్వాంసులుగా, క్రీడాకారులుగా, రాజకీయ నాయకులుగా, శాస్త్ర వేత్తలుగా, వ్యవసాయ పనుల్లో కూలీలుగా, పోలీస్ శాఖలో అధికారులుగా, కలెక్టర్లుగా, జాయింట్ కలెక్టర్లుగా వివిధ హోదాలలో పనిచేస్తూ తమదైన ముద్ర వేసుకుంటున్నారు. నేటి సమాజంలోని మహిళలు. వివిధ ఎన్నికలు వచ్చినప్పుడు ఓటర్ల జాబితాలను పరిశీలిస్తే మహిళా ఓటర్లే అధికంగా ఉంటున్నారు. అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించడంలో మహిళా ఓటర్లు ప్రధాన భూమిక వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏజెన్సీల నిర్వహణ విద్యార్థులకు యూనిఫాం కుట్టడం తదితర బాధ్యతలను మహిళలు తీసుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా మహిళా సాధికారతకు ఎన్నో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తుండడంతో సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు రాణిస్తూ జీవితంలో స్థిరపడుతున్నారు. ఒకవైపు కుటుంబ బాధ్యతలను మోస్తూ మరోవైపు ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ బిజీ జీవితాలను గడుపుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు మహిళలు. ఆదివారం ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మొదట మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక విజయాలను గుర్తించడానికి లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంకితం చేశారు. మహిళల హక్కుల కోసం పోరాడిన వారిని స్మరించుకుంటూ మహిళా సాధికారతను చాటి చెప్పేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. 1908 సంవత్సరంలో న్యూయార్క్ లో మహిళా కార్మికుల నిరసనల నేపథ్యంలో ఈ దినోత్సవం ప్రారంభమైంది. ఐక్యరాజ్యసమితి 1975 నుండి ఈ దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకోవడం ప్రారంభించింది. మహిళా సాధికారత, విద్య, ఆర్థిక స్వతంత్రత లింగ వివక్షకు వ్యతిరేకంగా అవగాహన కల్పించారు. మహిళా కార్మికులు తమ హక్కుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టిన నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలు నిరసనలు విస్తరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి కారణమైంది. మార్చి 8 అనే మాట వినపడగానే మదిలో మహిళా దినోత్సవం గుర్తుకొస్తుంది. సంఖ్యాశాస్త్రంలో 8 అనేది అత్యంత శక్తివంతమైన అంకెలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఆశయం, విజయం, ఆర్థిక నైపుణ్యాన్ని సూచించే అంకె ఇది. 8ని అడ్డంగా ఉంచినప్పుడు అనంత చిహ్నం అవుతుంది. అందుకే ఎనిమిది అనేది అనంతమైన అవకాశాలను సృష్టించే అంకె అని చెప్తుంటారు. చైనీస్ సంస్కృతిలో 8ని లక్కీ నెంబర్ గా భావిస్తారు. దీని ఉచ్చారణ ఫా లాగా ఉంటుంది. ఫా అంటే సంపద సృష్టించటము, అభివృద్ధి చేయడం అని అంటారు. ఇది ఇలా ఉండగా భారత దేశంలో ఎక్కువ శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తారు. వ్యవసాయ రంగంలో మహిళలు కూడా ప్రధాన భూమిక వహిస్తున్నారు. నాట్లు వేయడం, వరిపైర్లు కోయడం తదితర వ్యవసాయ పనులు చేస్తూ పురుషుల కంటే తామేమి తక్కువ కాదని నిరూపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఐక్యరాజ్యసమితి నేడు జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరంగా ప్రకటించింది. నేటి సమాజంలో మహిళలు కూడా భూమిపై హక్కులు సాధిస్తున్నారు. పాత వ్యవసాయ పద్ధతులకు స్వస్తి పలికి ఆధునిక వ్యవసాయ పద్ధతులపై దృష్టి సారించారు. సాంకేతికత పెరుగుతుండడంతో వ్యవసాయాన్ని విజయవంతమైన వ్యాపారంగా చేసుకోగలుగుతున్నారు. సాంకేతికతతో కూడిన యంత్ర పరికరాలు రావడంతో వ్యవసాయం చేయడము సులువైంది. ఒకప్పుడు పురుషులే వ్యవసాయ పనులు చేపట్టగా నేడు మహిళలు కూడా దగ్గరుండి వ్యవసాయ పనులు చేస్తున్నారు. భారతదేశంలో 13 శాతం వరకు మహిళలు భూమిపై యాజమాన్య హక్కులు కలిగి ఉన్నారు. మహిళా సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరి పొదుపు పాటిస్తూ ఆర్థిక పరిపుష్టిని సాధిస్తున్నారు. మట్టిలో మహలక్ష్మి లుగా పేరు గడిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ శాతం మంది మహిళలు వ్యవసాయ రంగంలో ఉన్న సంగతి తెలిసిందే. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే ఎంతో మంది మహిళలు ఉన్నత పదవులను నిర్వహించి త్యాగాలు చేసిన విషయాలు తెలుసుకోవచ్చు. మొదటి దేశ మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ, మొదటి మహిళా రాష్ట్రపతిగా ప్రతిభా పాటిల్, మొదటి లోక్సభ మహిళా స్పీకర్ గా మీరా కుమారి, మొదటి ఐపీఎస్ ఆఫీసర్ గా కిరణ్ బేడీ, దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే, తొలి మహిళా గవర్నర్ గా సరోజినీ నాయుడు పనిచేసి దేశం కోసం ఎంతో త్యాగం చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి వంటి వీరవనితలు చేసిన వీరోచిత పోరాటం అందరికీ ఆదర్శంగా నిలిచింది. నేటికీ వారి త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం దేశం తో పాటు ప్రపంచంలో కూడా ఎంతోమంది మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తూ వినూత్న ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ అందరి ప్రశంసలను పొందుతున్నారు.



## మార్చి 22 నుండి అభయ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ఖమ్మం అర్బన్, మార్చి 8(ప్రభాతవార్త)**

ఖమ్మం కార్పొరేషన్ 4వ డివిజన్ యు పి హెచ్ కాలనీలో వెలసి ఉన్న స్వయంభూ శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మార్చి 22నుండి నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి 22వ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లిక అంజయ్య మాట్లాడుతూ.. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెల్లి కొండలరావు కోశాధికారి పల్లపు సత్యం గౌరవ అధ్యక్షులు బొల్లి కొమరయ్య గౌరవ సలహాదారులు పల్లె బోయిన చంద్రయ్య మేకల వీరన్న ఉపాధ్యక్షులు బందు వెంకన్న గుగ్గులోత మణికంఠ అల్లిక వీరబాబు రాచకొండ వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి గుగ్గులోతు విజయ సంఘటన కార్యదర్శి పురం తిరుపతయ్య ప్రచార కార్యదర్శి ఐతనబోయిన వెంకటేశ్వర్లు ఉత్సవ కార్యదర్శులు వల్లపు మల్లయ్య శిల్ప దుర్గాప్రసాద్ బానోత్ మల్సూర్ నాయక్ భువనగిరి వీరయ్య ఆలేటి రామారావు వల్లోజు రాజు ఆలేటి నాగేశ్వరరావు బానోత్ సాలమ్మ ఎర్రోజు ఉమా సరికొండ వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు హెచ్‌పివి టీకా ఒక వరం**

**బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితం**

**అవగాహనతోనే ప్రాణాంతక వ్యాధులను జయించవచ్చు**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, మార్చి 8 ప్రభాతవార్త:**



బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితంగా ఉంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలను గర్భాశయ కంఠ క్యాన్సర్ నుండి రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని ఆదివారం ఆయన కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్యాన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే నివారించేందుకు ఈ టీకా ఎంతో దోహదపడుతుందని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన బాలికలందరికీ ఈ టీకా అందేలా వైద్య ఆరోగ్య శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ పద్ధతుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మహిళల సంక్షేమం కోసం యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధామోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**నల్లబెల్లి, మార్చి 8, ప్రభాతవార్త**

ప్రతి వ్యక్తి తప్పనిసరిగా పోషకాహారాన్ని తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించిన అనంతరం స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలు అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలని ప్రధానంగా వారి జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని ఆమె సూచించారు అందుబాటులో ఉన్న పౌష్టిక ఆహార పదార్థాలను తరచూ తీసుకోవాలని సూచించారు. పూర్వకాలంలో మన పెద్దలు ఎక్కువ శ్రమపడి ప్రతి సీజన్లో దొరికే ఆహార పదార్థాలను ఎక్కువ తీసుకునే వారిని వాటిని అనుసరించి మనం సైతం క్రమ పద్ధతిలో జీవించాలని ఆమె సూచించారు. వ్యవసాయ సాగులో ఉపయోగించే రసాయన పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె రైతులకు సూచించారు ఆ పెస్టిసైడ్స్ వాసనాల వల్ల సైతం క్యాన్సర్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆమె పేర్కొన్నారు. అలాంటి



ప్రమాదాలు జరగ కుండా ఎప్పటికప్పుడు వైద్యుల సూచనలను పాటించాలన్నారు. ప్రతి వ్యక్తికి వ్యక్తిగత శుభ్రత అవసరం అన్నరు. 14 సంవత్సరాల పైబడిన బాలికలకు గర్భస్థ ముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నర్సంపేటలో సీకేఎం హాస్పిటల్ వరంగల్ ఎంజీఎం వరంగల్ ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలలో ఉచితంగా టీకాలు వేస్తారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖలో ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహనతో పాటు నాలుగు దశలుగా మాత శిశు కిశోర వృద్ధుల సేవలు మధుమేహం అధిక రక్తపోటు క్యాన్సర్ పరీక్షలు టీబీ పరీక్షలు డెంగ్యూ మలేరియా తదితర పరీక్షలు సైతం తెలంగాణ టీ హద్దు ద్వారా ఉచితంగా నివారించి వాటికి సంబంధించిన ప్రత్యేకత ఉన్న డాక్టర్లచే పరీక్షలు చికిత్సలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సైతం ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకుంటున్న గ్రామస్తులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో అనేక రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి డిప్యూటీ బి ఎం అండ్ హెచ్ ఓ ఐ ప్రకాష్.ఆర్డీవో ఉమారాణి, తాసిల్దార్ ముప్పుకృష్ణ, ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు జి జి హెచ్ నర్సంపేట డాక్టర్ కిషోర్ డాక్టర్ కొమురయ్య ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇఫ్తార్ అహ్మద్ విజయ్ కుమార్ స్థానిక వైద్యాధికారి డాక్టర్ పిబి ఆచార్య ఉపసర్పంచ్ గుమ్మడి వేణు. మండల వ్యవసాయ అధికారి బండ రజిత. అనిల్ కుమార్ ప్రజా ప్రతినిధులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సాధికారత సాధించాలి

**నల్లబెల్లి, మార్చి 8, ప్రభాతవార్త**

మహిళలు సాధికారత సాధించినప్పుడే ఆర్థిక పోరోగతి సాధ్యమవుతుందని ఎంఈఓ ఎం అనురాధ అన్నారు. ఆదివారం నల్లబెల్లి ఎంపీడీవో కార్యాలయంలో టిఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షులు ఉడుత రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ మాట్లాడుతూ మహిళలు బలహీనులు కాదని బలమైన శక్తి స్వరూపులని నేడు విద్య, వాణిజ్య, పారిశ్రామిక, అంతరిక్షం లాంటి అన్ని రంగాల్లో రాణించి పురుషులకు సమానంగా ఎదిగి ఉన్నత స్థితిలో ఉన్నప్పుడే స్త్రీకి గుర్తింపు లభిస్తుందని అన్నారు. నల్లబెల్లి సర్పంచ్ నాగేల్లి జ్యోతి మాట్లాడుతూ పుట్టినప్పటినుండి బంధం కోసం, బాధ్యత కోసం, కుటుంబం కోసం, సర్వం త్యాగం చేస్తూ వారి అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి స్త్రీ మూర్తి రాజకీయంగా, ఉద్యోగాలలో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. పిఆర్‌టియుటిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కిరెడ్డి మహేందర్ మాట్లాడుతూ మహిళలు వంటింటికె పరిమితమైన నాటి రోజుల నుండి నేటి వరకు అంతరిక్షంలో ప్రవేశిస్తూ, అంది వచ్చిన అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమకంటూ గుర్తింపు తెచ్చుకోవాలని అన్నాడు. మహిళల కోసం 5 ప్రత్యేక సెలవులు ఇప్పించినటువంటి సంఘం పిఆర్‌టియు అని రానున్న రోజుల్లో ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి నాయకత్వంలో ఉద్యోగులకు నాణ్యమైన హెల్త్ కార్డులు రాబోతున్నాయన్నారు. అనంతరం మండలంలోని 60 మంది ఉపాధ్యాయినిలకు మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ



కార్యక్రమంలో పిఆర్‌టియు టీఎస్ నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి బానోత్ కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఓ శ్రీదేవి, జిల్లా కార్యదర్శి ఆర్ రజిత, మండల ఉపాధ్యక్షురాలు సిహెచ్ స్వరాజ్యం, వరంగల్ జిల్లా ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ చైర్పర్సన్ వసుధ, ఐసిడిఎస్ నల్లబెల్లి మండల సూపర్వైజర్ హేమలత, షేర్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ప్రశాంతి, మండలంలోని పిఆర్‌టియు బాధ్యులు కందకట్ల నాగరాజు, బద్రీనాథ్ ,కే వెంకటరామ్ నరసయ్య, ఉప్పునూతల లక్ష్మణ్, మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యాయినిలు ఉమాదేవి, రజిత, అనూష ,అనిత, మనోజ, రామస్వామి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ఖాదర్‌పేటలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త**

మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చిట్టీ లింగమ్మ కుటుంబానికి ప్రభుత్వం నూతనంగా ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసింది. దీంతో లబ్ధిదారుడు నిర్మాణాన్ని త్వరితగతిన నా పూర్తి చేశారు. కాగా ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నూతన గృహాన్ని ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ఎల్లప్పుడు ఇచ్చిన మాటకే కట్టుబడి



ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదోడి కల నెరవేరుతుందన్నారు అందరికీ పిల్లలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్,మాధారపు చరణ్, గ్రామ సర్పంచు గుడా



సంధ్య, మహేందర్ కంది క్రిష్ణ చైతన్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉప సర్పంచ్ బండి హరీష్,వార్డు మెంబెర్స్ అరిగేల రాజేష్,పెంతల రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వదూవరులను ఆశీర్వదించిన దొంతి

దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవా్త

మండలంలోని గుడ్డేల్లులపల్లి గ్రామానిక చెందిన తొర్రూరు హైమావతి రవి దంపతుల కుమారుడు నాగరాజు ఆదివారం వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, రాజు, ఒలిగె నర్సింగరావు, తిరుపతి, రవి, నగేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పేదోడి సొంతింటి కలను సాకారం చేసింది ఇందిరమ్మ రాజ్యం

**నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త**



పేదోడి సొంతింటి కళను సాకారం చేసింది కేవలం ఇందిరమ్మ రాజ్యమే అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్‌లోని పలు గ్రామాల్లో ఇండ్లను ప్రారంభించి లబిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు.పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమనిని పేర్కొన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అన్ని చెప్పి పేదలకు ఒక ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేరుకురుతుందని ఎమ్మెల్యే గారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల నాయకులు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## టింబర్ డిపోను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నెక్కొండ, మార్చి 8, ప్రభాతవార్త**



నెక్కొండ మండలం అమీన్‌పేట్ గ్రామంలో బొల్లికొండ గ్రామ నివాసి కాసోజు శ్రీధర్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర సామిల్ టింబర్ డిపోని రిబ్బన్ కట్ చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, చల్లా రగోత్తం రెడ్డి, వార్డ్ సభ్యులు మహ్మద్ అమీర్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, చిన్నకోరపోల్ చేరుముందు తండా సర్పంచ్ కునూసూత్ శ్రీనివాస్, ఇదునూరి ప్రభాకర్, బొల్లికొండ మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్, డప్పు వెంకన్న, చంద్రు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ు పాల్గొన్నారు.

## తడిచెత్త పొడిచెత్తపై అవగాహన



**దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవార్త**

తడిచెత్త,పొడిచెత్తతో రైతులు ఎరువులు చేసుకోవచ్చునని ఎంపీవో శ్రీధర్‌గౌడ్ అన్నారు. మండలంలోని గుడ్డేల్లుగలపల్లి, స్వామిరావుపల్లి, దుగ్గొండి నరగామాల్లో ఆదివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తడిచెత్త పొడిచెత్తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డు సందర్శించి వివరించారు. రోడ్లపై చెత్తను వేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి ప్రశాంత్, జంగిలి రాజు, పంచాయతీ కార్యదర్శులు వేణుప్రసాద్, వైనాల రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలిమెల 'పాలన'లో నారీ శక్తి...

-పలిమెల పంచాయతీల్లో మహిళల అధికారం..!

-మారుమూల పల్లెల్లో 'మగువ' గళం..

-అడవి బిడ్డల అరుదైన రికార్డు...!



**పలిమెల, మార్చి 8, ప్రభాతవార్త** అది జిల్లాలోనే అత్యంత మారుమూల ప్రాంతం. అటవీ ప్రాంతానికి చేరువగా ఉండే మారుమూల మండలం. కానీ అక్కడ నేడు రాజకీయ చిత్రం మారుతోంది. 'ఆడపిల్ల అడుగుపెడితే అరిష్టం' అనుకునే కాలం పోయి, 'మహిళా నాయకత్వమే మండలానికి శ్రీరామరక్ష' అనే స్థాయికి పలిమెల మండలం చేరుకుంది. పురుషాధిక్యత ఎక్కువగా ఉండే రాజకీయాల్లో, ఈ మండల మహిళలు తమదైన ముద్ర వేస్తూ జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు.

### -అంకెలలో 'అమ్మ' అధికారం...

పలిమెల మండలంలోని స్థానిక సంస్థల ప్రతినిధుల సంఖ్యను గమనిస్తే మహిళల ప్రాతినిధ్యం ఎంత బలంగా ఉందో అర్థమవుతుంది. కేవలం రిజర్వేషన్‌ల కోటాలోనే కాకుండా, ఉత్సాహంగా నాయకత్వ బాధ్యతలు చేపట్టడంలో వీరు ముందున్నారు. మండలంలో మొత్తం 8 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో ఏకంగా 5 స్థానాల్లో మహిళలే సర్పంచ్‌లుగా కొనసాగుతుండటం విశేషం. అదేవిధంగా మొత్తం 62 వార్డు సభ్యుల స్థానాలకు గాను 32 మంది మహిళా సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంటే సగానికి పైగా వార్డుల్లో మహిళా గళమే వినిపిస్తోంది.

### -అడ్డంకులను అధిగమించి...

సాధారణంగా మారుమూల ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు, కనీస వసతులు తక్కువగా ఉంటాయి. ఇలాంటి చోట్ల మహిళలు బయటకు వచ్చి రాజకీయాల్లో రాణించడం అంటే కత్తిమీద సామే. అయితే పలిమెల మహిళా ప్రతినిధులు కేవలం సంతకాలకే పరిమితం కాకుండా గ్రామాల అభివృద్ధిలోనూ చురుగ్గా పాల్గొంటున్నారు. నీటి సమస్యలు, పారిశుధ్యం, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ వంటి అంశాల్లో పురుషుల కంటే తామేమీ తక్కువ కాదని నిరూపిస్తున్నారు. 'చదువుకున్న మహిళలు రాజకీయాల్లోకి రావడం వల్ల మార్పు వేగంగా వస్తోంది. పలిమెల మండలం నేడు జిల్లాకే ఆదర్శంగా నిలవడం మాకు గర్వకారణం' అని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### -మహిళా సాధికారతకు నిదర్శనం...

ఒకప్పుడు ఇంటి గడపదాటని మహిళలు నేడు పంచాయతీ తీర్మాణాలు చేస్తూ ఊరి భవిష్యత్తును మారుస్తున్నారు. పురుషుల సంఖ్యను మించి మహిళా ప్రతినిధులు ఉండటం అనేది సామాజిక మార్పుకు ఒక పెద్ద సంకేతం. ఈ మారుమూల మండలం అందిస్తున్న స్ఫూర్తి రాబోయే రోజుల్లో మరిన్ని ప్రాంతాలకు దిక్సూచిగా మారనుంది.

## మహిళా శక్తికి పలిమెల వేదిక

-అంగన్‌వాడీ, డ్వాక్రా సంఘాల మహిళలతో

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**పలిమెల, మార్చి 8, ప్రభాతవార్త** పలిమెల మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంనందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి, ఉప సర్పంచ్ దందేరా కామేశ్వరి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల మహిళలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి, ఉపసర్పంచ్ కామేశ్వరిని మహిళలు ఘనంగా సన్మానించి వారియొక్క సేవలను కొనియాడారు. ఈసందర్భంగా సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి మాట్లాడుతూ..మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాలలో ముందుకు వచ్చి కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగు పరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని ఆమె పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల మహిళలు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ఆమె తీసుకుంటున్న చర్యలు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని మహిళలను సర్పంచ్ జవ్వాజి పుష్పలత, ఉపసర్పంచ్ కామేశ్వరి, వార్డు సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళలు ఒకరికి ఒకరూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దంపేటలో 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'

-ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ...



**మహదేవపూర్, మార్చి 8, ప్రభాతవార్త** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్దంపేట గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బీసుల లావణ్య-రాజేష్ నేతృత్వంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. గ్రామంలో సేకరించిన ఈ చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేసేందుకు, రీసైక్లింగ్ ప్రక్రియ కోసం తరలించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రహిత గ్రామంగా దీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రతి ఇంటి యజమాని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను వేరు చేసి అందించాలని ఈసందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజు గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

-సంబరాలతో కేక్ కట్..మహిళల సంతోషం అపారం...

-పాల్గొన్న శిశు సంక్షేమ శాఖ మేనేజర్ సుధారాణి



**కాటారం, మార్చి 8, ప్రభాతవార్త** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాటారం మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా శిశు సంక్షేమ శాఖ మేనేజర్ సుధారాణి హాజరై కార్యక్రమానికి గొప్ప ఉత్సాహన్ని పెంచారు. వేడుకల్లో మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాల సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని, మహిళా సాధికారతపై చర్చలు నిర్వహించారు. అనంతరం సుధారాణి మాట్లాడుతూ.. మహిళలు సమాజంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, వారి హక్కుల కోసం ప్రభుత్వం కృసి చేస్తోందని తెలిపారు. మహిళలు తమ అనుభవాలను పంచుకుని, గ్రామీణ అభివృద్ధిలో తమ సహకారాన్ని ప్రదర్శించారు. ఈవేడుకలతో మహిళలలో ఉత్సాహన్ని, ఐక్యతను పెంచాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఐత శకుంతల, రజిత, పద్మ, శ్రీలత, శోభారాణి, అశ్విని, భాగ్యలక్ష్మి, రమ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## బిఆర్ఎస్ పార్టీకి షాక్..!

-లక్కిరెడ్డి నర్సింహారెడ్డి రాజీనామా..

**మహముత్తారం, మార్చి 8, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. సీనీయర్ నాయకులు, రేగులగూడెం మాజీ ఎంపీటీసీ లక్కిరెడ్డి నర్సింహారెడ్డి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఆదివారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ మండల అధ్యక్షునికి పంపించినట్లు తెలిపారు. గడిచిన పది సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతున్న నర్సింహారెడ్డి, వ్యక్తిగత కారణాల వల్లనే ఈనిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనకు రాజకీయంగా అవకాశం కల్పించి, ఆదరించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరుసగా నాలుగు సార్లు ప్రత్యక్ష ఎన్నికల్లో తనను గెలిపించిన నర్సింగాపూర్, గండికామారం, నల్లగుంట మీనాజీపేట. రేగులగూడెం, పాత రేగులగూడెం, పోచంపల్లి, స్తంభంపల్లి(పీకే), సింగారం గ్రామ ప్రజలకు ఆయన రుణపడి ఉంటానని పేర్కోన్నారు. తనపై చూపిన ప్రేమానురాగాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని, భవిష్యత్తులో కూడా ప్రజల ఆశీష్షులు తనకు కావాలని ఆయన కోరారు. తెలంగాణ సాధించిన పార్టీని వీడటం బాధాకరమే అయినప్పటికీ, అనివార్య కారణాల వల్ల బరువెక్కిన హృదయంతో రాజీనీమీ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

## మసీదు వాడలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..

-డిపీఓ ఆదేశాల మేరకు బ్లీచింగ్ పౌడర్ చల్లింపు

-పాల్గొన్న సర్పంచ్ సడవలి, ఉప సర్పంచ్ బాణయ్య



**కాటారం, మార్చి 8, ప్రభాతవార్త** గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఇచ్చిన ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక మసీదు వాడలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వాడలోని మురుగు కాలువలను శుభ్రం చేయించి, పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం బ్యాక్టీరియా, కీటకాలు ధరిచేరకుండా వీధుల వెంట, కాలువల పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. కార్యక్రమంలో కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ఉపసర్పంచ్ కొండగోర్ల బాణయ్య, వార్డు సభ్యులు స్వయంగా పాల్గొని పనులను పర్యవేక్షించారు. ఈసందర్భంగా సర్పంచ్ సడవలి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ ఉన్నా నీటి వల్ల దోమలు పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. జిల్లా అధికారుల సూచనల మేరకు గ్రామంలోని అన్ని వార్డుల్లో దశలవారీగా ఇటువంటి పారిశుద్ధ్య పనులు చేపడుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్ అజీజ్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో చెత్త సేకరణ, నిర్వహణపై అవగాహన

**కాటారం, మార్చి 8, ప్రభాతవార్త** కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్థులకు తడి, పొడి చెత్త వేరు చేయడం, కంపోస్ట్ షెడ్ల నిర్వహణపై సమగ్ర సమాచారాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండపు రమేష్, పంచాయతీ కార్యదర్శి డి.రాజశేఖర్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ భూమి ఆక్రమణ



బచ్చన్నపేట, మార్చి 8 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని హనుమాన్ దేవాలయం పక్కన ఉన్న విలువైన దేవదాయభూమి అన్యాక్రాంతమవుతోందని, కొంతమంది వ్యక్తులు దేవాలయానికి చెందిన స్థలాన్ని కబ్జా చేసి, అక్కడ అక్రమంగా వాణిజ్య వ్యాపారాలను నిర్వహిస్తున్నారని స్థానికులు, ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై గోపాల్‌నగర్ గ్రామ సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరశురాములు, ఉప సర్పంచ్ చింతల కరుణాకర్, వార్డు సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. దేవాలయానికి చెందిన భూమిని ఆక్రమించుకుని సొంత ప్రయోజనాలకోసం వాడుకోవడం దేవుని ఆస్తిని అవమానించడమేనని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "గ్రామ ప్రజలందరూ భక్తిభావంతో పూజలు చేసుకునే పవిత్రమైన హనుమాన్ ఆలయ స్థలం కబ్జాకు గురికావడం బాధాకరం. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ఆ భూమిని సర్వే చేయించి, ఆక్రమణదారుల నుంచి దేవాలయ ఆస్తిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించని పక్షంలో ప్రజాప్రతినిధులందరితో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు ఈసందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పదిమంది వార్డు సభ్యులు కూడా పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా రక్షణ కవచం..

### -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



హెచ్‌పివి టీకా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ బారి నుండి కాపాడుతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను తీసుకోవాలని ఆయన సూచించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణలో ఈ వ్యాక్సిన్ ప్రభావవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. బాలికల ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు అవగాహన పెంచుకొని టీకా వేయించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. జిల్లాలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 2425 మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు. వీరందరికీ హెచ్‌పీవీ టీకా అందించే కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ చేపట్టిందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రితో పాటు మహదేవపూర్, చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో టీకా వేస్తారని సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించి వాక్సిన్ వేయించాలని సూచించారు. పిజిషియన్, పిడియాట్రిషన్, అనెస్తీషియా పర్యవేక్షణలో ఆరోగ్యం పరీక్షి ంచి తదుపరి వాక్సిన్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ృ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ చల్లా మధుసూదన్, ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రలో నారాయణపురం పాఠశాల విద్యార్థులు



బచ్చన్నపేట, మార్చి 8 ప్రభాతవార్త :

విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్రలు తరగతి గది అభ్యసనను ఆచరణాత్మకంగా మార్చే అద్భుత అవకాశంగా సరదాగా సంతోషంగా ఉంటుందని మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భార్గవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులను డైనోసార్ పార్క్, కోమటి చెరువులో బోటింగ్, పార్కులో సరదాగా సంతోషంగా ఆటలు ఆడించామన్నారు. విహారయాత్రలు చారిత్రక, శాస్త్రీయ, పర్యాటక ప్రదేశాలను సందర్శించడం ద్వారా ప్రత్యక్ష అనుభవాన్ని అందిస్తాయన్నారు. తద్వారా విద్యార్థుల్లో ఆలోచనావిధానం, సృజనాత్మకత, నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. విద్యార్థుల విహారయాత్రలకు సహకరించిన చిన్నారుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ విభ ఆధ్వర్యంలో ఉచిత దంతవైద్య శిబిరం



బచ్చన్నపేట, మార్చి 8 ప్రభాతవార్త :

జనగామ జిల్లా కేంద్రానికి చెందిన వామికా డెంటల్ హాస్పటల్ నేతృత్వంలో డాక్టర్ చింతకింది విభ ఆధ్వర్యంలో ఉచితదంత వైద్యశిబిరం నిర్వహించారు. వామికా డెంటల్ హాస్పటల్ బచ్చనపేటలో నిర్వహించిన శిబిరానికి దాదాపు 45మంది రోగులు హాజరుకాగా అవసరమైన రోగులకు మందులు, టూత్‌పేస్ట్‌లను డాక్టర్ చింతకింది విభ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్వాల నర్సింగరావు, ఉపసర్పంచ్ బైరి రజిత, వార్డు సభ్యులు ముద్దసాని నవ్య, కంకర్ల విజయలక్ష్మీ, కంకర్ల ఉమారాణి, దిడిగె చంద్రమ్మ, కనకం లావణ్య, ప్రశాంత్, భవాని, మాదవి, రాజు, భాస్కర్, మల్లేశం, అంజయ్య, శ్రీను, ఈవో అనిల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం



తరిగొప్పుల, మార్చి 8 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన సాయబోయిన అఖిల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని బారాస జిల్లా నాయకుడు ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ ఆదేశానుసారం ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.ఐదువేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, అంకం రాజారాం, జైపాల్, కనకరాజు, కలకుంట్ల రాజు ు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడులు అందజేత



దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవార్త

మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆదివారం ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు టీఎస్ఎఫ్‌సీసీ మాజీ చైర్మన్ అనిల్ కుర్మాచలం జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పరీక్షా ప్యాడులు, పెన్నులు, స్కేల్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు రమ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం చేరాలంటే నిరంతరం పాటు పడాలన్నారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయంవీడి మంచి వాతావరణంలో పరీక్షలు వ్రాయాలన్నారు. క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవిలో దాహార్తి తీర్చుతాం



దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవార్త

వేసవిలో ప్రజలు నీటితో ఇబ్బందులు పడకుండా ఉండాలని స్థానిక సర్పంచ్ గొడుగుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో ఆదివారం 99 రజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తడిపొడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో బోరింగును మరమ్మత్తు చేయించారు. మాట్లాడుతూ నీటితో సమస్య రాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎద్దు రాజు, వార్డు సభ్యులు రజిత, కామ సోమలక్ష్మి, కేశవకుమార్, పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్, కారోబార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త



మండల అధ్యక్షులు రమేష్‌కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు మహిళలకు అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో సెంటర్ ఫర్ పీపుల్ ఫారెస్ట్రీ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను అందరినీ గౌరవించుకోవడం మన భాధ్యత అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటి వరకూ కోట్లాది రూపాయల సున్నావడ్డీ రుణాలను అందించి ఉచిత బస్సు ప్రయాణం ఇందిరమ్మ చీరలు గ్రామీణ సంఘాలకు పక్కా భవనాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. వాటిని మహిళలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జాటోతు ప్రియాంక,బానోతు వీరన్న,వార్డు మెంబెర్ హర్ష సునీత,బండి నిర్మల,మొగులోజు రేవతి,ఊరుగొండ మోనిక,మురహరి రాధిక, అమ్మ రజిత,పెండ్లి సుగుణ,హర్ష రాధిక, ఆమదగాని సుమలత, సింగరబోయిన యశోద గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వికల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మహిళల్లో సర్వికల్ క్యాన్సర్‌ను నివారించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకోవడానికి అర్హులని తెలిపారు. 2011 ఫిబ్రవరి 1 నుండి 2012 ఫిబ్రవరి 28 మధ్య జన్మించిన బాలికలు ఈ కార్యక్రమానికి అర్హులని వివరించారు. అర్హులైన యువతులు ముందుగా తమ వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకుని, తల్లిదండ్రుల అనుమతితో వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం మాదిరిగానే ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ములుగు, ఏటూరునాగారం, వెంకటాపురం మండల కేంద్రాలలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. యువతులు ఏఎన్ఎం, ఆశా వర్కర్లను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాలరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు రావాలి

**: ఎఫ్ఆర్‌వో మాధురి శీతల్**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మహిళలు ఆత్మస్థైర్యం పెంపొందించుకొని ప్రతి రంగంలో ముందడుగు వేయాలని పస్రా ఎఫ్ఆర్‌వో మాధురి శీతల్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తాడువాయి మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాధురి శీతల్ మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని, డ్రైవింగ్, కరాటే, స్విమ్మింగ్ వంటి నైపుణ్యాలను నేర్చుకొని అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లయ్య మాట్లాడుతూ మహిళలు లేకుండా సమాజం మనుగడ సాధ్యం కాదని, వారికి గౌరవం ఇవ్వాలని అన్నారు. 13 సంవత్సరాల వయస్సులోనే ధైర్యాన్ని చాటిన మలాలా ఉదాహరణను ప్రస్తావిస్తూ మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని చెప్పారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వయం ప్రతిపత్తితో జీవించాలని, మానసిక ధైర్యంతో అన్ని రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో ఉత్తమ సేవలు అందించిన మహిళలను గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన మహిళల్లో దాదాపు 40 మందికి పైగా సన్మానాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో మాధురి శీతల్, మహిళా సమతా కన్వీనర్ యమున, కోకన్వీనర్ ఇందిర, అనిత, ఏహెచ్ఎస్ హెచ్ఎం రేవతి, ఇంద్రనగర్ హెచ్ఎం రేణుక, మాజీ జెడ్పీటీసీ వలియోబి, జేవీవీ బాధ్యులు నరేందర్, జనగాం బాబురావు, మాజీ ఎంపీటీసీ జట్టి లక్ష్మి, వార్డ్ మెంబర్ నాజ్మా, సుమ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# జాకారం అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం...

శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన అటవీ శాఖ సిబ్బంది..




**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని మల్లంపల్లి సమీప జాకారం సెక్షన్ అటవీ ప్రాంతంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భారీగా మంటలు వ్యాపించడంతో అటవీ ప్రాంతంలో కొంతసేపు ఆందోళన నెలకొంది. స్థానికులు గమనించి వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించగా, ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. వెంటనే మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు. అటవీ శాఖ సిబ్బంది దాదాపు రెండు గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిగా ఆర్పివేయడంతో అటవీ ప్రాంతంలో మంటలు అదుపులోకి వచ్చాయి. పెద్ద ఎత్తున నష్టం జరగకుండా అధికారులు వేగంగా స్పందించడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు.

# పోలీసులకు చిక్కిన జూదగాళ్ళు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామ శివారు ప్రాంతంలో జూదం (పేకాట) ఆడుతున్న వారిపై ములుగు పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.23,600 నగదు మరియు 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ములుగు ఎస్‌హెచ్ఓ, ఎస్సై యు. ఉపేందర్ రావు ఆధ్వర్యంలో ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జూదం ఆడుతున్న 7 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న రూ.23,600 నగదు మరియు 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్సై యు. ఉపేందర్ రావు తో పాటు ములుగు రెండవ ఎస్సై బి. చంద్రశేఖర్, సివిల్, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ములుగు పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు పోలీస్ స్టేషన్లో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ములుగు డీఎస్పీ ఈ. కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు మరియు మహిళా పోలీస్ అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ములుగు సీఐ డి. సురేష్, ఎస్సైలు యు. ఉపేందర్ రావు, బి. చంద్రశేఖర్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల సేవలను గుర్తిస్తూ పోలీస్ శాఖలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు

# విశ్వ జ్యోతి స్కూల్‌లో మహిళా దినోత్సవం వేడుకలు

**వెంకటాపురం ప్రభాతవార్త** మహిళా సాధికారిక లక్ష్యంగా మహిళలు



ముందుకు సాగాలని విశ్వ జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అన్నారు. మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, తమ పాఠశాలలోని ఉపాధ్యాయులు దయా హృదయం కలిగి సమాజంలో సాటి మహిళలకు సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. మహిళలకు గౌరవం, సమాన హక్కులు, ప్రోత్సాహం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ప్రధాన శక్తిగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులలో వెల్లివిరిసిన సేవా భావంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 50 మంది వితంతువులకు, వృద్ధ మహిళలకు చీరల పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది థామస్, రాధిక, దుర్గాపూర్ణిమ, మాధురి , సంయుక్త, కళ్యాణి, మనోజ్ఞ , లలిత, శరణ్య, శ్రావణి, మధుప్రియ, స్రవంతి ఉపాధ్యాయేతర సిబ్బంది వినోద్, సాయి, ముత్యావతి, రవి పేరెంట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### పసర పోలీసులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

### పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలి.

### గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి

### చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దిష్ట ప్రదేశాల్లో వేయాలి

### పసర ఎస్ హెచ్ ఓ. తాజుద్దీన్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో"99 రోజుల్లో భాగంగా పసర పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ. తాజుద్దీన్ ఆధ్వర్యంలో"ఆదివారం క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్.హెచ్.ఓ. ఎస్.ఐ. తాజుద్దీన్ పోలీసు అధికారులు స్టేషన్ సిబ్బంది పోలీసులు స్టేషన్ పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగాపసర ఎస్.ఐ. తాజుద్దీన్ మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మండలంలో ఉన్న గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, నిర్దిష్ట ప్రదేశాల్లో వేయాలని ప్రజలకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచడం, గ్రామాలను స్వచ్ఛంగా ఉంచడం కోసం ప్రజలు



సహకరించాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా రోడ్లు, పోలీస్ స్టేషన్ పరిసరాలు మరియు ప్రజా ప్రదేశాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశమని పోలీసులుతెలిపారు.పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.హెచ్. ఓ.తాజుద్దీన్. పి.ఎస్.ఐ.ఆంజనేయులు, ఎస్.ఐ. నాగరాజు, ఎస్.ఐ. ఏరయ్య, ఏ.ఎస్.ఐ. నరోత్తంరెడ్డి, టీ.జీ.ఎస్పీ. ఆర్. ఎస్.ఐ.లాల్ మహ్మద్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# శాంతి భద్రతల పరిరక్షణలో మహిళ పోలీస్‌ల పాత్ర ఎంతో కీలకం

### మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులకు ఘన సన్మానం : ఎస్‌హెచ్‌ఓ తాజుద్దీన్



గోవిందరావుపేట ప్రభాతవార్త.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆవరణలో ఆదివారం ఎస్‌హెచ్‌ఓ తాజుద్దీన్ ఆధ్వర్యంలో.మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు . మహిళ పోలీస్ ల సేవలను కొనియాడుతూ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓ. తాజుద్దీన్ మాట్లాడుతూ, మహిళా పోలీస్ సిబ్బంది చట్టం మరియు శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమాజంలో మహిళల భద్రత కోసం వారు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. పోలీస్ శాఖలో మహిళల సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహిళా పోలీసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.హెచ్. ఓ. తాజుద్దీన్. పి ఎస్. ఐ. ఆంజనేయులు. ఎస్ ఐ నాగరాజు పోదా. ఎస్ ఐ.ఏ రయ్యా. హెడ్ కానిస్టేబుల్ నరోత్తం రెడ్డి. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవంతో మహిళా సాధికారత సాధించాలి

### ....బాల్య వివాహాలను నిర్మూలించాలి

### జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమల త

### ఉత్తమ బి ఎల్ వో కోర్స సమ్మక్క కు సన్మానం



**వెంకటాపురం ప్రభాతవార్త** మహిళలు ఆత్మగౌరవంతోనే మహిళా సాధికారతను సాధించాలని ములుగు జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత అన్నారు.వెంకటాపురం(నూగురు) కాపేడ్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాపేడ్ సంస్థ డైరెక్టర్ బ్రదర్ లూర్దురాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వెంకటాపురం మండలంలోని మహిళా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.ములుగు జిల్లా సంక్షేమ అధికారి ప్రేమ లత మహిళా సాధికారత ను ఉద్దేశించి మాట్లాడారు. "బాల్య వివాహ ముక్త్ భారత్" నినాదంతో భారత ప్రభుత్వం 2030 నాటికి బాల్య వివాహాలు లేని భారత దేశ నిర్మాణమే ధైర్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు . బాల్య వివాహ రహిత ములుగు జిల్లాను రూపొందించడం లో భాగస్వాములం కావాలని పిలుపునిచ్చారు. వివాహాలను నిర్మూలిస్తే మహిళల హక్కులను కాపాడినట్లేనని అన్నారు. మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని కాపేడ్ సంస్థ డైరెక్టర్ బ్రదర్ లూర్దురాజ్ అన్నారు.బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ,పోక్సో చట్టం 2012 లను గురించి ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికృష్ణ వివరించారు..ఈ కార్యక్రమానికి మహిళా సర్పంచులు, మాజీ మండల మహిళా ప్రజా ప్రతినిధులు పాల్గొని మహిళా చైతన్యం పై వివరించారు.రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బి ఎల్ వో గా.అవార్డ్ అందుకున్న కోర్స సమ్మక్క ను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మహిళామణులకు కాపేడ్ సంస్థ ఆధ్వర్యంలో జ్ఞాపికలు అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సిడిపిఓ ముత్తమ్మ, సూపర్వైజర్ లు పుష్పలత, శ్యామల, మహిళా సర్పంచ్ లు ,వివిధ గ్రామాల నుండి మహిళా మణులు పాల్గొన్నారు..

# కాటారం ఒకటో వార్డులో తాగునీటి సమస్య పరిష్కారం..

### -కొత్త మోటర్ బిగించిన సర్పంచ్, ఉప సర్పంచ్

**కాటారం, మార్చి 8, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు సత్వరమే పరిష్కరించారు. వార్డులోని అన్వర్ ఖాన్ ఇంటి ముందున్న పబ్లిక్ బోరు మోటరన గత కొన్ని రోజులుగా పనిచేయకపోవడంతో స్థానికులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈవిషయాన్ని గమనించిన ఒకటో వార్డు సభ్యురాలు కొండపర్తి జ్యోతి-రమేష్(రవి) సర్పంచ్ పంతకాని సడవలి, ఉప సర్పంచ్ కొండగోర్ల బాణయ్యల దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. వారి ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన పాత మోటర్ స్థానంలో కొత్త మోటర్ బిగించే పనులు పూర్తి చేశారు. ఆదివారం స్వయంగా సర్పంచ్, ఉప సర్పంచ్ పనులను పర్యవేక్షించి బోరును పునరుద్ధరించి ప్రజలకు నీటి సరఫరాను



అందుబాటులోకి తెచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని ఏ వార్డులోనైనా తాగునీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజా సౌకర్యాల కల్పనలో ఎటువంటి జాప్యం జరుగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ సమస్యను పరిష్కరించినందుకు ఒకటో వార్డు ప్రజలు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పంతకాని సడవలి, ఉప సర్పంచ్ కొండగోర్ల బాణయ్య, ఒకటో వార్డు సభ్యురాలు కొండపర్తి జ్యోతి-రమేష్(రవి), స్థానిక వార్డు ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహదేవపూర్ ఇసుక క్వారీల వద్ద పోలీసుల ఆంక్షలు...

### -నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు..

### -మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్

**మహదేవపూర్, మార్చి 8, ప్రభాతవార్త**



మహదేవపూర్ మండల పరిధిలోని ఇసుక క్వారీలకు సంబంధించి ఇసుక లారీలపై టార్పాలినన(పట్టా) కప్పడం, లెవలింగ్ చేసే వ్యవహారంలో పోలీసులు కఠిన నిబంధనలను అమలులోకి తెచ్చారు. ఆదివారం రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదం దృష్ట్యా శాంతిభద్రతలను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీస్ శాఖ వెల్లడించింది. ఇసుక క్వారీలలో ఎవరూ కూడా తమ సొంత నిర్ణయాలతో లారీలపై టార్పాలిన్ లెవలింగ్ చేయడాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ స్పష్టం చేశారు. ఈవిషయంలో గ్రామస్థులు లేదా ఇతర వ్యక్తులు జోక్యం చేసుకోకేడదని ఆయన హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమించి ఎవరైనా లారీలపై లెవలింగ్ చేసి, డ్రైవర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. లారీ డ్రైవర్‌లను వేధించినా, అక్రమంగా డబ్బులు డిమాండ్ చేసినా ఉపేక్షించేది లేదని ఆయన తేల్చి చెప్పారు. గ్రామ ప్రజలు ఎవరూ కూడా ఆవేశపూరిత నిర్ణయాలకు పోకుండా, చట్టాన్ని గౌరవించి పోలీసులకు సహకరించాలని కోరారు. క్వారీ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిరంతరం నిఘా ఉంటుందని ఎస్సై పవన్ కుమార్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఆర్చరీలో రామిళ్ల అనయ ప్రభంజనం..

### -గోల్డ్ మెడల్‌తో జాతీయ పోటీలకు ఎంపిక

**కాటారం, మార్చి 8, ప్రభాతవార్త** రాష్ట్ర స్థాయి ఆర్చరీ(విలువిద్య) పోటీల్లో చిన్నారి రామిళ్ల అనయ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ పోటీల్లో తన విలువిద్య నైపుణ్యంతో ప్రత్యర్థులను చిత్తుచేసి గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకుంది. అండర్-13 విభాగంలో పోటీపడిన అనయ, మొత్తం 360 పాయింట్లకు గాను ఏకంగా 354 పాయింట్లు సాధించి స్వర్ణ పతకాన్ని సాధించడమే కాకుండా, తెలంగాణ రాష్ట్రం తరపున తన సత్తా చాటింది. ఆల్ ఇండియా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సెలక్షన్ పోటీలలో అనయ అత్యుత్తమ ప్రతిభను కనబరిచింది. రాష్ట్రం నుండి పాల్గొన్న క్రీడాకారులలో మొదటి స్థానంలో నిలిచి, జాతీయ స్థాయి



పోటీలకు అర్హత సాధించింది. ఈనెల 26వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలు ప్రారంభంకానున్నాయి. ఈమెగా టోర్నీలో తెలంగాణ రాష్ట్రం తరపున అనయ ప్రాతినిధ్యం వహించనుందని కోచ్ నగేష్ మరియు తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ప్రతినిధులు అధికారికంగా వెల్లడించారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయికి ఎంపికైన అనయను ఆమె కోచ్ నగేష్, కుటుంబ సభ్యులు, తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా అభినందించారు. రాబోయే జాతీయ పోటీల్లో కూడా అనయ తన విజయ పరంపరను కొనసాగించి, రాష్ట్రానికి మరిన్ని పతకాలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## బాల వికాస్ అద్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

కాజీపేట్ మార్చి08(ప్రభాత వార్త)

సోమిడి గ్రామంలో 62 డివిజన్ లో బాలవికాస్ స్వచంద సంస్థ ఆద్వర్యంలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్, జక్కుల.రవిందర్ యాదవ్ మాజీ కార్పొరేటర్ జక్కుల రమ పాల్గొని మాట్లాడుతూ మహిళా హక్కుల ఉద్యమంతో పాటు సమానత్వం విముక్తి కోసం మహిళలు చేసిన పోరాటాన్ని,స్మరించుకుంటారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం లింగ సమానత్వం,పునరుత్పత్తి హక్కులు,మహిళలపై,హింస,దుర్వినియోగం వంటి సమస్యలపై దృష్టి పెడుతుంది. అన్నారు.ఈ కార్యక్రమంలో బాల వికాస్




డైరెక్టర్,ఫాదర్,ఉడుముల.శౌరి,కాసు.మోనిక,జన్ను.ఫాతిమా,మహిళా,అధ్యక్ష ంరాలు,కుమ్మరి.నీల,మాచర్ల.లత,కుమ్మరి.పూల,కుమ్మరి.లక్షి ్మ,ఆరూరి.ర జిత,తాళ్లపెల్లి.సప్న,కుమ్మరి.సరోజన, గ్రామహిళలందరు పాల్గొన్నారు.

## పాత్ వేలు లేని పరకాల ప్రధాన రోడ్లు

### అక్రమ వ్యాపారాలకు అడ్డాలు అరిగోస పడుతున్న జనాలు

( పరకాల ప్రభాతవార్త )

నియోజకవర్గ కేంద్రమైన పరకాల పట్టణంలోని ప్రధాన రోడ్లకు పాత్ వేలు నిర్మించకపోవడంతో అక్రమ వ్యాపారాల వారికి పాత్ వేలు అడ్డాలుగా మారిపోయాయి. ఎన్నో ఏండ్లుగా పరకాల ప్రధాన రహదారులను 100 ఫీట్లు వెడల్పు చేయాలని పట్టణవాసులు డిమాండ్ చేయడం గమనార్హం. అయితే రాజకీయ పార్టీల నేతల చట్టంలో ఇరుక్కున్న 100 ఫీట్ల రహదారి ఎట్టకేలకు 80 ఫీట్ల ఒప్పందంతో రూపం దాల్చింది. దాంతో నూతన బీటీ రోడ్డు వేశారు. ఈ క్రమంలో కొన్నాళ్లకు రోడ్డు మధ్యలో డివైడర్ లు నిర్మించారు. వాటిలో మొక్కలు పెంచి సుందరీకరించే క్రమంలో మొక్కలు నాటారు. దానిని సంరక్షి ంచాల్సిన వారు వాటి ఆలనా పాలన చూసుకోకపోవడం కేవలం డివైడర్ లు గానే మిగిలిపోయాయి. ఇలాంటి చర్యలతో పాటు ప్రధాన రహదారులైన పరకాల హన్మకొండ,పరకాల భూపాలపల్లి, పరకాల హుజురాబాద్, పరకాల అంబాల రూట్లలో రహదారికి ఇరువైపుల పాత్ వేలు నిర్మించాల్సి ఉండగా ఆర్ అండ్ బి అధికారులు గానీ, పురపాలకం గానీ ఇన్నేళ్లుగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. రోజురోజుకు విస్తరిస్తున్న పరకాల పురపాలక పట్టణం, నిత్యం రాకపోకలు కొనసాగించే ప్రయాణికులతో రద్దీ పట్టణ రహదారులు విలసిల్లుతున్నాయి. పాత్ వేలు నిర్మించకపోవడంతో రోడ్డుకిరువైపులా స్థలం చిరు వ్యాపారుల కబ్జా కోరల్లో చిక్కుకుంది. కాగా ప్రధాన రహదారుల వెంట ఉన్న భవనాలలో అద్దెకు ఉన్నవారికి ఎదుటనే



చిరు వ్యాపారులు కబ్జా చేసి తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారం కొనసాగిస్తూ ఎలాంటి అద్దె లేకుండా వేలాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. వేలాది రూపాయలు అద్దె చెల్లిస్తూ రహదారి వెంట ఉన్న వ్యాపారులు దివాళ తీస్తున్నారు.నెలకో భవనం మూతపడి ఖిఅద్దెకు ఇవ్వబడునుఖి అనే బోర్డు వేలాడుతూ కనిపించడం విచారకరం. ఇప్పటికే పరకాలను జిల్లా చేయాలని పరకాల ప్రాంత వాసులు ఆందోళనలు చేసినా ఫలితం లేకుండా పోయింది. పరకాలలో వ్యాపార రంగం వెలి వేసినట్లుగా మారిపోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పరకాల సుందరీకరణలో భాగంగా రహదారులకిరువైపులా పాత్ వేలు నిర్మించాల్సిన అవశ్యకత ఎంతయినా ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. దాంతో రోడ్డు విశాలంగా మారి వాహనదారులకు, పాదచారులకు, ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా అవుతుందని త్వరితగతిన పాత్ వేలా నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతయినా ఉందని పలువురు అంటున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

పరకాల మార్చి 8 (ప్రభాతవార్త )

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పరకాల సీఐ క్రాంతికుమార్ పేర్కొన్నారు. పరకాల పోలీస్ స్టేషన్ లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా కానిస్టేబుళ్లను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తూ, తమ ఉనికిని, ప్రతిభను చాటుకోవడంతో పాటు వివిధ రంగాలను శాసిస్తున్నారని అన్నారు.మహిళలు ఇంటికి పరిమితం కాకుండా సాంకేతిక, రాజకీయ, విద్యా రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని చెప్పారు.సమానత్వం కోసం సాగిన సమరమే ఈ దినోత్సవం కాబట్టి



ఆకాశంలో సగభాగమైన మహిళలు అవకాశాల్లో, అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదగాలని అన్నారు. శ్రమలో పుట్టి, పెరుగుతున్న శ్రామిక నారీమణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మహిళా పోలీసులకు ఘన సన్మానం

శాయంపేట, మార్చి 8 (ప్రభాతవార్త):



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది కర్తవ్యనిష్ఠతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని, వారి సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.అనంతరం మహిళా పోలీసులకు శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది రాజు, హోంగార్డులు చందు,మురళి పాల్గొని మహిళా పోలీసులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం

పరకాల మార్చి 8 (ప్రభాతవార్త



)పరకాల పురపాలక సంఘం నూతన చైర్మన్ గా ఎన్నికైన పావుశెట్టి సునీల్ కుమార్ ను పరకాల సిటిజన్ ఫోరం, శ్రీ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ నాగబండి విద్యాసాగర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భవాని కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, కన్యకా పరమేశ్వరి ఆలయ సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,పరకాల పురపాలక సంఘ కౌన్సిలర్లు కొయ్యడ శ్రీనివాస్, బండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## నర్సింగ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆనంద అర్పిణికి సన్మానం

శాయంపేట, మార్చి 8 (ప్రభాతవార్త)



:అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్షర దివిటీ పత్రిక ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆనంద అర్పిణిని నిర్వాహకులు ఘనంగా సన్మానించి మెమెంటోతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రానికి చెందిన ఆనంద అర్పిణి పేద ప్రజలకు నిత్యం అంకితభావంతో నర్సింగ్ సేవలు అందిస్తున్నందుకు ఈ గౌరవం అందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆమె పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం సతీమణి కావడం విశేషం.ఈ సందర్భంగా ఆనంద అర్పిణి మాట్లాడుతూ ఈ సన్మానం తనకే కాకుండా నర్సింగ్ వృత్తిలో సేవలందిస్తున్న ప్రతి నర్సింగ్ సిబ్బందికీ చెందిందని పేర్కొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్‌ను కలిసిన గజ్జి శంకర్

శాయంపేట,మార్చి 8,(ప్రభాతవార్త):



అంతర్జాతీయ మహిళా దినోత ్సవాన్ని పురస్కరించుకుని తల్లి దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు గజ్జి శంకర్ ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మహిళల సాధికారత, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమని గజ్జి శంకర్ తెలిపారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

## మడికొండ పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కాజీపేట్ మార్చి08(ప్రభాత వార్త)

మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని మడికొండ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా,కానిస్టేబుల్,విజయలక్షి ్మని మడికొండ పోలీస్ఇ న్స్పెక్టర్,పుల్యాల.కిషన్ వారి సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్, కిషన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్బంగా ప్రపంచంలో ఉన్న మహిళలందరికి శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు కుటుంబం కోసం మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో ఉండి ముందుకు నడుపుతున్నారని సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం అందరికి దక్కవలసిన హక్కులని మహిళలు వాటిని పొందేవిధంగా మనం కృషి చేయాలనీ సూచించారు. మహిళలకు మద్దతుగా,వారి భద్రత కోసం సమిష్టిగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ ముఖ్యమంత్రి “ఆమెతో నిలబడండి“ అను సూచనకు అనుగుణంగా మహిళలకు పోలీస్ పరంగా సమూచిత గౌరవం ఉండే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన టిడిపి నేతలు

వరంగల్ సిటీ మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం పారిశుద్ధ్య కార్మికులను టిడిపి నేతలు ఘనంగా సన్మానించారు. ఆదివారం టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మిక సోదరీమణులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళ విషయంలో మహిళా అభ్యున్నతికి ఎంతో పాటుపడిన విషయం గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి




ఆంధ్రప్రదేశ్లో నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళల అభివృద్ధి గురించి మహిళలకు ఆస్తిలో సమానకు చేయడం జరిగిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఉన్నప్పుడు ఆర్థికంగా మహిళలు ముందుండాలని వారి కాళ్ళ మీద వారు నిలబడి కుటుంబాన్ని పోషించుకోవాలన్న ఉద్దేశంతో డ్వాక్రా పొదుపు సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొట్ట మొదటి శాసనసభ మహిళా స్పీకర్ మహిళ దళిత సోదరీమణి ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ నియమించిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు. భారతదేశంలోనే రాజకీయ పార్టీకి మహిళా విభాగము అనేది ఉండేది కాదని నందమూరి తారక రామారావు పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళలకు రాజకీయాల్లోగౌరవం ఉండాలని తెలుగుదేశం పార్టీలో తెలుగు మహిళా రాష్ట్ర విభాగాన్ని ఏర్పాటు చేసిన సంఘతి గుర్తు చేశారు. మహిళా విభాగానికి మహిళలను అధ్యక్షురాలు చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ ఇది మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని కొనియాడారు

## కొమ్మాల జాతర రథోత్సవానికి పోటెత్తిన జనం.

గీసుగొండ ప్రభాతవార్త.

కొమ్మాల లక్ష్మీ ్మనరసింహస్వామి రథోత్సవం శనివారం రాత్రి 11 గం: ప్రారంభమై అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ వేడుకను వీక్షి ంచడానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండిభక్తజనం పోటెత్తింది. గోవింద నామ స్మరణాలతో ఆలయ ప్రాంగణం మారుమూయింది. గుట్టపై నుంచి దేవతామూర్తులను భక్తుల సమక్షంలో పల్లకిలో మంత్రోచ్చారణలతో కిందికి తీసుకువచ్చి రథం ముందు స్వామివారికి దాదాపు రెండు గంటలు ప్రత్యేక పూజలు చేసి రథం ముందు కొబ్బరికాయలు,గుమ్మడికాయలు కొట్టి దేవతలను రథముపై ఆశీనులను గావించి ఆ రథమును భక్తులు ఇరు ప్రక్కల ఉన్న తాళ్లతో లాగుతూ గుట్ట చుట్టూ మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రథమును లాగి నరసింహస్వామి కృపకు పాత్రులైనారు. ఈ రథోత్సవం చాలా కన్నుల పండుగగా జరిగింది. ఆలయ ప్రాంగణమంతా ఆనంద ఉత్సవాలతో మిరుమిట్లు కొలిపే కాంతులతో, కోలా హలంతొ మారుమ్రోగింది. ఈ ఉత్సవంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ విశ్వేశ్వర్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. మొత్తం మీద శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి జాతర నవరాత్రులు అట్టహాసంగా కిక్కిరిసిన భక్తజనంతో ఆనందోత్సవాలతో స్వామివారి కల్యాణం, బండ్లు తిరుగుట, రథోత్సవం నిర్విఘ్నంగా జరిగాయి. జాతరకు సంబంధించిన అన్ని శాఖల సిబ్బంది, అధికారులతో స్థానిక శాసనసభ్యులు ప్రకాశ్ రెడ్డి గారి పర్యవేక్షణలో జయప్రదం గావింపబడింది అని చెప్పవచ్చు. ఈ జాతర సక్సెస్ కావడానికి తోడుపడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆలయ కమిటీ అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.



## బాలసముద్రం యూనిట్ ను వేస్ట్ టు ఎనర్జీ పార్క్ గా తీర్చిదిద్దండి..

**పార్క్ లలో కంపోస్ట్ విక్రయాలు నిర్వహించాలి..**

**విక్రయించిన బోండాలను నేరుగా యూనిట్ కి అందజేయాలి..**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ సిటీ మార్చి 8 ప్రభాతవార్త

బ్బాలసముద్రం యూనిట్ ను వేస్ట్ టు ఎనర్జీ పార్క్ గా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం హన్మకొండ బాలసముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వర్మి, విండ్రో కంపోస్ట్, కోకో పిట్ యూనిట్, డి ఆర్ సి సి కేంద్రాల ను హన్మకొండ జిల్లా కలెక్టర్, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్మి కంపోస్ట్ ద్వారా తయారైన ఎరువు అమ్మకాలు జరపాలని, ఇందుకు సంబంధించిన



ప్రొడక్ట్(ఉత్పత్తిని) ఎక్కువ మొత్తంలో తయారు చేయాలని సూచించారు. కంపోస్ట్ ఎరువు అమ్మకాలను ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని, విండ్రో కంపోస్ట్ కు సంబంధించి 60 సంచుల ఎరువును హార్టికల్చర్ వారికి అందజేసి విక్రయించాలని అన్నారు. ప్రజలు ఎరువును కొనుగోలు చేయడానికి వీలుగా నగరంలోని పార్కుల్లో కంపోస్ట్ ఎరువును అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తయారుచేసిన ఎరువును సంచులలో నింపి హార్టికల్చర్ వారికి అందజేయాలని ఎరువుల అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. డి ఆర్ సి సి కేంద్రాన్ని సందర్శించిన తరుణం లో కేంద్రానికి వచ్చిన డ్రై మెటీరియల్ ను వేరు చేసి బ్యూటిఫికేషన్ సెంటర్ లా శుభ్రం గా ఉండేలా చూడాలని నగరం లోని అన్ని డి ఆర్ సి సి కేంద్రాలు ఇదే తరహా లో నిర్వహించేలా చూడాలన్నారు. అనంతరం కోకో పిట్ యూనిట్ కు చేరుకొని ఉత్పన్నం అయిన కాయర్ (కొబ్బరి బోండా ల నుండి తీసిన పీచు) ను మార్కెట్ లో అమ్మే విధంగా సహకరిస్తూ యూనిట్ నిర్వహాకునికి బల్దియా పరంగా సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. కొబ్బరి బోండాల విక్రయదారులు వాడిన బొండాలను నేరుగా ఇక్కడే డంప్ అయ్యేలా చూడాలని బాలసముద్రం కేంద్రాన్ని వేస్ట్ టు ఎనర్జీ పార్క్ గా తీర్చిదిద్దడంతో పాటు వీటిని సందర్శించే విధంగా ప్రణాళిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఎం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, సానిటరీ సూపర్వైజర్ లు నరేందర్, గోల్కొండ శ్రీను, వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్య ఉద్యమాలకు తీరనిలోటు

**కూసం రాజమోళి ఆకస్మిక మరణం.ఎం సి పి ఐ (యు)**

**జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

గీసుగొండ ప్రభాతవార్త.

ప్రజా ఉద్యమ నాయకుడు గ్రామాల అభివృద్ధికి దిక్సూచి అమరజీవి కామ్రేడ్ కూసం రాజమోళి ఆకస్మిక మరణం చైతన్య ఉద్యమాలకు తీరని లోటని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు గుండెపోటుతో మరణించిన సీనియర్ ప్రజా పోరాటాల యోధుడు, కమ్యూనిస్టు నాయకుడు, ఆదర్శ గ్రామాల స్ఫూర్తిదాత అమరజీవి కామ్రేడ్ కూసం రాజమోళికి జోహార్లు. ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఇతర కమ్యూనిస్టు నాయకులు రాజమోళి పార్థివదేహానికి పూలమాలతోనివాళులర్పించారు. కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ కనకం సంధ్య స్థానిక నాయకులు గూడ సురేష్ జెట్టి రాజు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు నినాదాలు చేస్తూ జోహార్లు అర్పించారు.






## నగరంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

వరంగల్ సిటీ మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ఓ సిటీ క్రీడా మైదానంలో ఆదివారం మేరా యువ భారత్ వరంగల్ ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల కోసం 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెం, మ్యూజికల్ చెయిర్, లెమన్




అండ్ స్పూన్ రన్, తాడు తీయుట (టగ్ ఆఫ్ వార్) వంటి పలు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, అదనపు కలెక్టర్,సంధ్యారాణి, మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ కలిసి ప్రారంభించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఓర్పు, సహనం, అహింసకు ప్రతిరూపమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పలత, జిల్లా యువజన సేవల అధికారి అనిల్ కుమార్, సుబేదార్ రమేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, జీసీఐ గాయత్రి, మాగ్దం మూర్తి, శేషనారాయణ, టీఎస్డబ్ల్యూఆర్ఎస్ వరంగల్ ఈస్ట్ కళాశాల డాక్టర్ రాజలక్ష్మి ్మ, సమత, వరంగల్ వెస్ట్ కళాశాల డాక్టర్ రాధిక, డాక్టర్ మానస, మేరా యువ భారత్ వాలంటీర్లు వెల్దండి సురేష్, నవీన్ యాదవ్, విజయ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గుండు అఖిలేష్ ఐపీఎస్ కు ఘనంగా సన్మానం

**అభినందనలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం**

వరంగల్ సిటీ మార్చి 8 ప్రభాతవార్త

హన్మకొండ జిల్లా న్యూ శాయంపేట వాస్తవ్యుడు గుండు అఖిలేష్ ఐ.పి.ఎస్ ఆల్ ఇండియా ర్యాంక్ 464 సాధించి ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపిఎస్) కు ఎన్నిక కాబడిన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కోడం రవి ప్రకాష్, జనరల్ సెక్రటరీ గుర్రపు రాజమోళి, కోశాధికారి బూర తిరుపతయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్, కొండ బత్తుల రాజేందర్ ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులను అందించిన కృషిని వారు అందించిన ప్రోత్సాహాన్ని ప్రశంసించారు.



# ఘన్‌పూర్‌లో కలెక్టర్ విస్తృతంగా తనిఖీలు

**- మెరుగైన వైద్యం అందించాలి**
**- ఆస్పత్రి నిర్మాణ పనులు వేగవంతం కావాలి**
**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

స్టేషన్‌ఘన్‌పూర్‌లో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదివారం విస్తృతంగా పర్యటించి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగాకమ్యూనిటీ హెల్త్‌సెంటర్ ని సందర్శించి ఆసుపత్రి పరిసరాలు, మందులను, టాయిలెట్స్, వార్డ్ నిర్వహణ, ఇలా ప్రతీ అంశాలని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతీ వార్డ్ పరిశుభ్రంగా ఉండాలని, సరిపడా మందులను అందుబాటులో ఉంచుకోవాలని, శానిటేషన్, తదితర అంశాలమీద వైద్య అధికారులకు కలెక్టర్ పలు సూచనలను తెలిపారు. అనంతరం వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యం తీసుకుంటున్న రోగుల దగ్గరికి కలెక్టర్ వెళ్లి వారి అనారోగ్య సమస్యలను తెలుసుకొని అందుకు తగ్గ వైద్యం అందుతుందా లేదా, సమయానికి డాక్టర్‌లు అందుబాటులో ఉంటున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులతో మాట్లాడుతూ ఎక్స్ రే సేవలను వెంటనే అలాగే డయాలసిస్ సేవలను కూడా వారంరోజుల్లో అందుబాటులోకి తీసుక రావాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న వందపడకల ఆసుపత్రిని పరిశీలించి ఇప్పటివరకు ఎంత మేరకు నిర్మాణ పనులు అయ్యాయి, ఇంకా ఏమిమి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్న వివరాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించి ప్రతీగది నిర్వహణని కలెక్టర్ క్షుణ్ణం గా పరిశీలించి కార్యాలయ నిర్వహణ మీద, పరిసరాల పరిశుభ్రత మీద మున్సిపల్ కమిషనర్‌కి కలెక్టర్ పలు విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



జనగామ టౌన్, మార్చి 8 ప్రభాతవార్త :

ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా మహిళా విభాగం, వనితా క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం, ఉగాది వేడుకలు ఆదివారం స్థానిక గాయత్రి గార్డెన్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ విశిష్ట అతిథులుగా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, కోశాధికారి బెజుగుం బిక్షపతి, రీజియన్ చైర్మన్లు పడకండి రవీందర్, సారబు ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రి గార్డెన్లో డాక్టర్ వరూధిని మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, వనితా క్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్షురాలు గంగిశెట్టి అనుజా ఆధ్వర్యంలో నిర్వహించగా మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతీఒక్క మహిళకు సన్మానం చేశారు. కార్యక్రమంలో దాదాపుగా 80 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు కోశాధికారులు డాక్టర్ మాధంశెట్టి వరూధిని, గంగిశెట్టి అనూజ, తమ్మి ప్రవంతి, వనిత క్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్షురాలు గంగిశెట్టి అనూజ, కాపర్తి మాధవి, కౌకోటి రామరావు, రాజ్యలక్ష్మి, తాటిపెల్లి లావణ్య, గన్ను స్నేహలత వివిధ మండలాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



జనగామ కల్చరల్, మార్చి 8 ప్రభాతవార్త :

జనగామ వైట్ అండ్ వైట్ క్లాత్ షోరూం యజమాని గజ్జి మధు మానవత ధృక్పథంతో జనగామ పట్టణంలో నివసిస్తున్న నిరుపేద గుడిసెవాసులకు, చిన్నారులకు అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో గజ్జి మధు అమ్మ ఫౌండేషన్ అన్న సమర్పణ కార్యక్రమానికి ఓమ్ని వెహికల్‌ని, నిత్యవసర సరుకులు బియ్యం, గుడిసెవాసుల పిల్లలకి వస్త్రాలను అందించడం వారి స్నేహితులతో కూడా అమ్మక్యాంటీన్ కు గిన్నెలు కూడా ఇతరాత్ర సహాయ సహకారాలు అందించారన్నారు. నిరంతరం ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా మహా అన్న సమర్పణ కార్యక్రమానికి నిరంతరం తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారని, ప్రతీఒక్కరు సందర్భం ఏదైనా కానీ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా మేము మీ గ్రామస్థాయి పట్టణ స్థాయిలో ప్రజలు యువత కలిసికట్టుగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగి నరసింహులు, గుగులోతు ప్రభాకర్, కోడం నవీన్, మణి లకన్ సింగ్, ఎండి అప్రోచ్, కొయ్యాడ విశ్వ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాళ్లగుట్ట మల్లన్న స్వామి పట్నాలు



రఘునాథపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం గ్రామంలో తాళ్లగుట్ట శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి పట్నాలు సర్పంచ్ ద్యాగల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఐదు సంవత్సరాలకు మల్లన్న పట్నాలు వేయడం అనావాయితీ సందర్భంగా ఆదివారం కులసంఘాల పెద్దలు అందరూ కలిసి గ్రామ ఆడపడుచులు అందరూ మల్లన్న స్వామికి బోనాలు చెల్లించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ద్యాగల రాజశేఖర్, ఆలయ కమిటీ చైర్మన్ చుక్క భూపాల్, అన్ని కులసంఘ పెద్దలు, ప్రజలు అందరూ పాల్గొన్నారు.

# జనగామ వార్త



## క్రీడల్లో ప్రతిభకనబరిచిన కట్కూర్ విద్యార్థులు



బచ్చన్నపేట, మార్చి 8 ప్రభాతవార్త :

ప్రధానమంత్రి సంసాద్ భువనగిరి పార్లమెంటు క్రీడా మహోత్సవంలో జనగామ జిల్లా తరుపున మొదటి బహుమతి సాధించి బచ్చన్నపేట మండలం కట్కూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కలసి ఆదివారం జరిగిన భువనగిరి పార్లమెంటు కాన్స్టిట్యూషన్ లెవల్లో జరిగినటువంటి క్రీడాలలో ఖో ఖోలో మొదటి బహుమతి సాధించి ఒక లక్ష రూపాయల బహుమతి గెలుచుకున్నారు. ఈనెల 14,15తేదీలలో నిర్వహించే కార్యక్రమంలో క్రీడాలా కేంద్రమంత్రి చేతులమీదగా నగదు బహుమతిని అందుకోనున్నారు. విద్యార్థులు ప్రధానమంత్రి సంసాద్ భువనగిరి పార్లమెంటు క్రీడా మహోత్సవం జనగామ జిల్లా తరుపున క్రిడలుఆడి మంచి ప్రతిభ ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచినందకు కట్కూర్, బచ్చన్నపేట ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు విద్యార్థులను అభినందించారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి




నర్మెట, మార్చి 8 ప్రభాతవార్త :

పల్లె ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం నర్మెట్ట గ్రామంలో పలువార్డు ల్లో తడి చెత్త పొడి చెత్త గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించే విషయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్ వచ్చినప్పుడు తడి పొడి చెత్తలను ఇంట్లోనే వేరు చేసి ప్లాస్టిక్, ఫైబర్, పేపర్ లాంటి వ్యర్థలను పొడి చెత్తగా, కూరగాయల వ్యర్థాలు నీటిలో తడిసిన కుళ్ళిన వ్యర్థాలను తడి చెత్తగా అందించాలని తెలిపారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అందించకుండా రోడ్ల పైన గాని వీధుల్లో గాని మరో కాలువలోగాని వేసినా పంచాయతీ చట్టం ప్రకారం రూ.500లు, షాపుల వారికి వెయ్యి రూపాయలు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, వార్డు సభ్యులు పొన్నంబాలకృష్ణ, కారోబార్ చిర్ర వెంకట్‌రెడ్డి, సిబ్బంది రామకృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాలలో రాణించాలి

బచ్చన్నపేట, మార్చి 8 ప్రభాతవార్త :

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కొడవటూరు సర్పంచ్ నీల కవిత, బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సంగరావు అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళ ప్రజా ప్రతినిధులను, పంచాయతీ మహిళ కార్మికులను సన్మానించారు. బచ్చన్నపేట, కొడవటూరు గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. అదేవిధంగా మహిళా దినోత్సవం కారణంగా మహిళలతో కేక్ కట్‌చేసి మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. సర్పంచ్ నీల కవిత, ఉప సర్పంచ్ గంగం దయాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఎం.రవికుమార్, మానస, ఎన్.మాధవి, ఎ.నాగరాజు, పంచాయతీ సెక్రటరీ, వీఓఏలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

# యువత గంజాయికి దూరంగా..క్రీడలకు దగ్గరగా ఉండాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

-ముగిసిన 4వ జిల్లా స్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్

-విజేతలకు బహుమతులు అందజేసి ఎస్పీ సంకీర్త్





**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నాలుగవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులకు వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించారు. యువతలో ఐక్యత, క్రమశిక్షణ మరియు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ..యువత గంజా వంటి మాదక ద్రవ్యాలకు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడలపై ఆసక్తి చూపాలని సూచించారు. యువతకు ఏదైనా సమాచారం తెలిసినా భయ పడకుండా పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగవని, పోలీసులు ఎల్లప్పుడూ యువతకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. యువత మరియు పోలీసులు కలిసి పనిచేస్తే సమాజంలో శాంతి భద్రతలు మరింత బల పడతాయని అన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వాలీబాల్ పోటీల్లో భూపాలపల్లి టీం ప్రథమ బహుమతి, మహాదేవపూర్ టీం ద్వితీయ బహుమతి గెలుచుకోగా, కబడ్డీ పోటీల్లో మహాముత్తారం టీం ప్రథమ బహుమతి, మహాదేవపూర్ టీం ద్వితీయ బహుమతి సాధించింది. విజేతలకు షీల్డ్లు, మెడల్స్‌తో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఆర్ఐ పూర్ణచందర్ తదితర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ పవిత్ర మాసంలో జకాత్, ఫిత్రా, సదఖా - దానం ధర్మాల మహిమ..

### -వరంగల్ ఇస్లామియా బిఈడి కళశాల వైస్ ప్రిన్సిపాల్ అక్రమ్ మొహమ్మద్



**జయశంకర్ భూపాలపల్లి, మార్చి 8, ప్రభాతవార్త** పవిత్ర ఖురాన్ అవతరించిన నెలగా రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనది. ఈ నెలలో ఉపవాసం (రోజా) పాటించడం మాత్రమే కాకుండా, దానం ధర్మాలు చేయడం కూడా విశేష పుణ్యకార్యం. ముఖ్యంగా జకాత్, ఫిత్రా (జకాతుల్ ఫిత్ర్) మరియు సదఖా అనే మూడు ముఖ్యమైన దానాల గురించి ప్రతి ముస్లింలు అవగాహన కలిగి ఉండాలి.

**-జకాత్ అంటే ఏమిటి..?**

జకాత్ ఇస్లాం మతంలోని ఐదు ప్రధాన స్తంభాలలో ఒకటి. ఈ ఐదు స్తంభాలు (షహాదత్, నమాజ్, రోజా, జకాత్, హాజ్)లో జకాత్ ఒక ముఖ్యమైన విధిగా పేర్కొనబడింది. జకాత్ అనగా సంపాదించిన ఆస్తిలో నిర్దిష్ట భాగాన్ని (సాధారణంగా 2.5%) అవసరమైన వారికి ఇవ్వడం. ఒక ముస్లిం వ్యక్తి తన వద్ద ఉన్న సంపద నిసాబ్ పరిమితి దాటినపుడు, సంవత్సరం పూర్తయిన తరువాత జకాత్ ఇవ్వాలి.

**-జకాత్ ఎవరికి ఇవ్వాలి..?**

పవిత్ర ఖురాన్‌లో ఎనిమిది వర్గాల వారికి జకాత్ ఇవ్వాలని పేర్కొనబడింది.

1.పేదవారు, 2.నిరుపేదలు, 3.అప్పులపాలు అయినవారు, 4. మార్గమధ్యంలో చిక్కుకున్నవారు, 5.అల్లాహ్ మార్గంలో సేవ చేసే వారు, 6.జకాత్ సేకరించే వారు, 7.బానిసత్వంలో ఉన్నవారు, 8.హృదయాలను ఇస్లాం వైపు ఆకర్షించవలసినవారు. జకాత్ సమాజంలో ఆర్థిక అసమానతలను తగ్గించి, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

**-జకాతుల్ ఫిత్ర్ (ఫిత్రా)**

రంజాన్ మాసం ముగింపు సమయంలో, ఈద్ ఉల్ ఫిత్ర్ నమాజ్‌కు ముందు ఇవ్వవలసిన దానమే ఫిత్రా. ప్రతి ముస్లిం వ్యక్తి – చిన్నవాడు గానీ, పెద్దవాడు గానీ – కుటుంబంలో ఉన్న ప్రతి సభ్యుని తరఫున ఫిత్రా ఇవ్వాలి.

**-ఫిత్రా ముఖ్య ఉద్దేశ్యం..**

ఉపవాస సమయంలో జరిగిన చిన్నపాటి లోపాలను పరిహరించడం, పేదలు కూడా ఈద్ పండుగను ఆనందంగా జరుపుకోవడానికి సహాయం చేయడం, సాధారణంగా ధాన్యం (గోధుమలు, బియ్యం, ఖర్జూరం) లేదా వాటి సమానమైన నగదు ఇవ్వవచ్చు.

**-సదఖా అంటే ఏమిటి..?**

సదఖా అనేది స్వచ్ఛంద దానం. ఇది తప్పనిసరి కాదు, కానీ ఎంతో పుణ్యకరమైనది. సదఖా కేవలం ధనం ఇవ్వడమే కాదు. ఆకలితో ఉన్నవారికి ఆహారం ఇవ్వడం. రోగులను పరామర్శించడం. అనాథలకు సహాయం చేయడం. మంచి మాట చెప్పడం కూడా సదఖాగా పరిగణించబడుతుంది. ప్రవక్త మహమ్మద్ సదఖా ప్రాముఖ్యతను ఎంతో స్పష్టంగా వివరించారు. ఆయన ఉపదేశాల ప్రకారం, చిన్న సహాయం చేసినా అది అల్లాహ్ దృష్టిలో మహత్తరమైనదే.

**-రంజాన్‌లో దానధర్మాల ప్రాధాన్యం...**

రంజాన్ మాసంలో చేసిన ప్రతి సత్కార్యం అనేక రెట్లు పుణ్యఫలాన్ని ఇస్తుందని విశ్వసించబడుతుంది. ఈ పవిత్ర మాసంలో పేదలకు ఆహార కిట్లు పంపిణీ చేయడం, అనాథాశ్రమాలు, మదరసాలకు సహాయం చేయడం, వైద్య సహాయం అందించడం, విద్యార్థులకు విద్యా సహాయం చేయడంవంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతాయి.

**-ఇస్లాం మతంలో దాన ధర్మాల తాత్పర్యం..**

ఇస్లాం మతం సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది. ధనవంతులు తమ సంపదలో ఒక భాగాన్ని పేదలకు పంచడం ద్వారా సమాజంలో సోదరభావం పెంపొందుతుంది. జకాత్, ఫిత్రా, సదఖా ద్వారా పేదరికం తగ్గుతుంది. ఆర్థిక సమతుల్యత ఏర్పడుతుంది. మానవతా విలువలు బలపడతాయి. అల్లాహ్ కృప పొందవచ్చు.

**-ముగింపు...**

రంజాన్ మాసం ఆత్మశుద్ధి, సహనం, దయ, దానం వంటి విలువలను బోధించే పవిత్ర కాలం. జకాత్, ఫిత్రా, సదఖా వంటి దానధర్మాలు ముస్లింల జీవితంలో ఆధ్యాత్మికతను పెంపొందించడమే కాకుండా సమాజంలో సౌభ్రాతృత్వాన్ని బలపరుస్తాయి. ఈ రంజాన్‌లో ప్రతి ఒక్కరూ తమ శక్తికి తగిన విధంగా దానం చేసి, అవసరమైన వారికి అండగా నిలబడాలి. అదే రంజాన్ సారాంశం. ఉపవాసంతో పాటు ఉపకారం. అల్లాహ్ మనందరికీ సత్కార్యాలు చేసే తౌఫీఖ్ ప్రసాదించుగాక..ఆమీన్...

# మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు..

**మొగుళ్లపల్లి, మార్చి 08, ప్రభాతవార్త:** నేటి కంప్యూటర్ యుగంలో మహిళలు పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పంచాయతీ కార్యదర్శి నరేష్ అన్నారు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ పంచాయతీ సిబ్బందిని, అంగన్వాడీ టీచర్లను, ఎఎన్ఎం, ఆకా కార్యకర్తలను, మహిళ సంఘాల వాళ్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక స్త్రీ తన ఇంటితో పాటు దేశాన్ని, సమాజాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళా నేడు అంతరిక్షంలోకి అడుగుపెట్టి తమ గొప్ప తనాన్ని ప్రపంచానికి తెలియజేసిందన్నారు. రాజకీయంగా స్త్రీలు రాష్ట్రాన్ని శాసించే స్థాయికి ఎదిగారన్నారు. స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చాట్ల విజయ, ఉపసర్పంచ్ హిమబిందు. వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి...

నేటి తరం మహిళలకు రాణి రుద్రమదేవి, సమ్మక్క-సారలమ్మలే ఆదర్శం..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

-జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..





**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కార్యాలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహిళల పాత్ర సమాజ అభివృద్ధిలో ఎంతో ముఖ్యమని, మహిళలు ధైర్యంగా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళల ధైర్యసాహసాలకు ప్రతీకలైన రాణి రుద్రమదేవి, సమ్మక్క-సారలమ్మ, రాణి లక్ష్మీబాయి వంటి మహనీయ మహిళలను స్మరించుకున్నారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, పరిపాలన, క్రీడలు తదితర రంగాల్లో పురోగతి సాధిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. మహిళల భద్రత మరియు సాధికారత కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖతో పాటు సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని అన్నారు. అనంతరం మహిళా ఎస్ఐలు కేక్ కట్ చేసి జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, భూపాలపల్లి సీఐ నరేష్, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**రేగొండ మార్చి 08 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రేగొండ గ్రామ సర్పంచ్ వారణాసి మోనిక అంజి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోనిక మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఉపయోగించుకొని మహిళలంతా అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సి ఏ రేగూరి రజిత, వైనాల సుమలత, వారణాసి సమ్మక్క, ముదురుకొల్ల రాధిక, వారణాసి రేణుక, పెండేలా విజయ, ఉజ్జాని లచ్చక్క, గుటోజు వసుమతి, సరిత తదితరులు పాల్గొన్నారు.



# కాళోజి వాకర్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మహబూబాబాద్ టౌన్, మార్చి8, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాళోజి వాకర్స్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి ఓలేటి జ్యోతి, ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి, వార్డు కౌన్సిలర్ కాటా భాస్కర్‌లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పోటీపడుతున్నప్పటికీ సమాన అవకాశాలు పొందడంలో ఇంకా వివక్షకు గురవుతున్నారని అన్నారు. అనంతరం పట్టణంలోని వివిధ రంగాలకు చెందిన మహిళలను ఘనంగా సత్కరించారు. సన్మానం పొందిన వారిలో రూరల్ ఎస్సై దీపిక, పర్వీన్‌బేగం, బానోత్ విజయ, భూక్య శ్వేత, కవిత, విమల, సునితాదేవి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డోలి



సత్యనారాయణ, మైస నాగయ్య, మైస శ్రీనివాస్, లక్ష్మయ్య, విష్ణువర్ధన్, సుధాకర్, రాజన్న, శ్యామ్‌రావు, వెంకన్న, ఉపేందర్, రవీందర్, జగదీష్, మల్లేష్, ప్రవీణ్‌కుమార్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో హెచ్‌పివి వ్యాక్సిన్ ప్రారంభం

మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి8, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌రావు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో గర్భాశయకాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాదులను నివారించవచ్చున్నారు. ప్రజలు వ్యాక్సిన్‌పై ఉన్న అపోహలు తొలగించి ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు వ్యాక్సిన్ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీవీవీపీ కోఆర్డినేటర్ చింత రమేష్, ఆర్‌ఎంఒ



డాక్టర్ జగదీష్, డాక్టర్‌లు లక్ష్మినారాయణ, మోహన్, మౌనిక, స్వామి, శ్రీనివాస్‌రావు, రవి, అరుణ్, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేంకటేశ్వరస్వామి తిరు కళ్యాణం

-పాల్గొన్న ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని అనంతాద్రి వేంకటేశ్వర స్వామి ఏకవింశతి 21వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేంకటేశ్వరస్వామి తిరు కళ్యాణ ఉత్సవాన్ని ఆలయ అర్చకులు గొడవర్తి చక్రధాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, డిసిసి అధ్యక్షులు భూక్య ఉమ ముఖ్య అతిధులుగా పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయం చుట్టూ గిరిప్రదక్షణ చేయడానికి సీసీరోడ్డు నిర్మాణం, కళ్యాణ మండపం నిర్మాణానికి కృషిచేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ ఉత్సవంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతిరమేష్, నాయిని ప్రభాకర్ రెడ్డి, అర్చకులు శ్రావణ్‌కుమార్ చార్యులు, హేమంత్, సంతోష్, గౌతమ్, విజయ కుమారాచార్యులు, భక్తులు మల్యాల రంగారావు పాల్గొన్నారు.

## బయ్యారం పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

బయ్యారం, మార్చి8, ప్రభాతవార్త: బయ్యారం పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. గార్ల, బయ్యారం సీఐ రవీందర్, ఎస్సై తిరుపతి మహిళా పోలీస్ సిబ్బంది రజిని, కనక, వనిత, శ్రీలత, రాజేశ్వరిలను ఘనంగా సత్కరించారు. కేక్ కట్‌చేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం వారి అంకితభావానికి, ధైర్య సహాసాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహిళా పోలీసులు పోలీస్‌శాఖలో కీలకభూమిక పోషిస్తూ సమాజంలో శాంతి భద్రతల కోసం ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మైబూబి, హెడ్‌కానిస్టేబుల్ పాపారావు, ఖాజా మోయినుద్దిన్, రమేష్, సురేష్, శ్రీధర్, జీవన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, రాము, మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## కంటికి రూపం.. ఇంటికి దీపం మహిళ

-వీరన్ననాయక్ దంతవైద్యశాలలో ప్రపంచ మహిళ దినోత్సవం

మహబూబాబాద్ టౌన్, మార్చి8, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని స్థానిక డాక్టర్ వీరన్ననాయక్ దంతవైద్యశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వీరన్ననాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ వీరన్ననాయక్ మాట్లాడుతూ మహిళల పోరాట పటిమను, సేవా దృక్పదాన్ని కీర్తించారు. నేటి సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా పనిచేస్తున్నారన్నారు. ఇంటిని సక్రమ మార్గంలో నడిపించేది మహిళ మాత్రమేనని, నేడు దేశ ఆర్థిక వ్యవస్థను నడిపించేది కూడా మహిళే కావడం గౌర్వకారణం అన్నారు. మహిళలు రాజకీయంలో, ఉద్యోగాలతో పాటు క్రీడల్లో అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని ఇది దేశాభివృద్ధికి ఎంతగానో తొడ్పడుతుందని అన్నారు. ఇటీవల మహబూబాబాద్‌కు వచ్చిన జిల్లా కలెక్టర్ కూడా మహిళేనని నేటి యువత వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని మహిళలకు సూచించారు. అనంతరం మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది అరుణ, సంధ్య, సుజాత, దరంసోత్ వెంకన్న, రామారావు, భావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్యనగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మహబూబాబాద్ టౌన్, మార్చి8, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మహబూబాబాద్ మున్సిపాలిటిలోని సుందరయ్య నగర్‌లో టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను శాలువాతో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళల యొక్క గొప్పతనాన్ని కీర్తించారు. ఈ కార్యక్రమంలో రామునాయక్, దుర్గేష్, బుగ్గి, కాంతి, రాధ, జగ్గి, రాములు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కోయగూడెంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

బయ్యారం, మార్చి8, ప్రభాతవార్త:



బయ్యారం మండలం కోయగూడెం గ్రామ పంచాయతీలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సర్పంచ్ బానోత్ లింగానాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గతంలో సూర్నపాక రమణ తన ధైర్య సహాసాలతో సూర్నపాక రామారావు గృహం దగ్ధం అవుతున్న క్రమంలో మంటలను అదుపు చేశారు. ఈమేరకు ఆమెను అభినందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికే కాకుండా గ్రామాభివృద్ధికి ప్రధాన బలం అన్నారు. గ్రామాభివృద్ధిలో మహిళలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొంది రాంబాబు, పంచాయతీ కార్యదర్శి భూక్య వెంకన్న, వార్డు సభ్యులు, గ్రామస్థులు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంజాల ఐలయ్యకు ఉగాది పురస్కారం

గార్ల, మార్చి8, ప్రభాతవార్త:



గార్లకు చెందిన ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్యకు ఉగాది పురస్కారం లభించింది. ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వరమధురిమ కల్చరల్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉగాది పురస్కారాల ప్రధానోత్సవంలో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్, శోభన్‌బాబు, విల్సన్, వివి రెడ్డి, రవీందర్‌ల చేతుల మీదుగా ఐలయ్యకు పురస్కారాన్ని ప్రధానం చేసి శాలువాతో సత్కరించారు. ఉగాది పురస్కారం అందుకున్న ఐలయ్యను పలువురు సాహిత్యవేత్తలు అభినందించారు.

## గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

గార్ల, మార్చి8, ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వంటగ్యాస్ సిలీండర్‌పై రూ.50పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నెహ్రూసెంటర్‌లో ఖాళీ సిలిండర్‌లను ప్రదర్శిస్తూ మహిళతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర ధరలు పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పశ్చిమాసియాలో ఉద్రిక్తల కారణంగా ఆయిల్ కొనుగోలుపై ఆంక్షల నేపథ్యంలో గ్యాస్ ధరలు పెంచడం పేద, మద్యతరగతి ప్రజలపై బారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందునూరి కవిత, నాగమణి, శ్రీలక్ష్మి, సాయి, ఉమావతి, కోటయ్య, రాము, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## నేడు పీహెచ్‌సీలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

*ఇనుగుర్తి, మార్చి 8, ప్రభాతవార్త:*

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికఖిలో భాగంగా జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ వో ఆదేశాల మేరకు నేడు ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి. సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ క్యాంపులో ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు (చిన్నపిల్లల, ఎముకల, కంటి, దంత, స్త్రీల వ్యాధుల నిపుణులు, జనరల్ ఫిజీషియన్) పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యంగా మాతాశిశు, కిషోర (కౌమార దశ), మరియు వృద్ధులకు ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సహకరించాలని ఆయన కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు స్థానిక ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను సంప్రదించాలని డాక్టర్ సురేష్ సూచించారు.



## మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

*నెల్లికుదురు,మార్చి 8,ప్రభాత వార్త*

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు పెద్దపీట వేస్తూ, అనేక సంక్షేమాలను అందజేస్తుందని స్థానిక సర్పంచ్ పులి



వెంకన్న అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హెచ్ అలివేల ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టగా, ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కుమార్, స్థానిక సర్పంచ్ పులి వెంకన్న హాజరై స్థానిక పార్టీ నాయకులతో కలిసి మహిళలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంచాల వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అధ్యక్షులు మధ్య రాజేష్, కుమ్మరి కుంట నరేందర్, ఆర్ఎంపీ డాక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, హోదాల్లో ఉన్న మహిళలతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ తగాదాలతో పొలంలో గడ్డి మందు పిచికారీ

### లబోదిబోమంటున్నరైతు..

*నరసింహుల పేట మార్చి 8 ప్రభాత వార్త*

కుటుంబం తగాదాలతో వరి పొలంలో గడ్డి మందు పిచికారి చేసిన సంఘటమండలంలోని దాసు తండా లో చోటు చేసుకుంది. రైతు తెలిపిన వివరాల ప్రకారం తమ అత్తమామలకు చెందిన 20గుంటల వ్యవసాయ భూమిని కౌలుకు మరో రైతుకు ఇచ్చి సాగు చేస్తున్నారు.గతంలో తమ



కుటుంబానికి తమ మరిదికుటుంబానికి మధ్యలో గొడవలు జరుగుతున్నయని ఈ క్రమంలో అత్త మామలకు చెందిన పొత్తులఉన్న 5తులాల బంగారం, కేజీ వెండిని తన మరిది శంకర్ అయన భార్య కౌసల్య తీసుకుని వెళ్లారు. పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ చేసిన పట్టించుకోలేదు. దీంతో పొత్తుల ఉన్న 20 గుంటల వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో మరిది భార్య కౌసల్య కొడుకు నరేందర్ తో కలసి ఈ నెల 6న తండాలో ఫంక్షన్ కు వచ్చారు. ఎవరు లేని సమయంలో పొలంలో గడ్డి మందు పిచికారీ చేసి వెళ్లిపోయారు. తండాకు చెందిన వ్యక్తులు విషయం చెప్పడంతో తమ కుటుంబ సభ్యులతో కలసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.గడ్డి మందు పిచికారీ చేయడంతో తమ పంట పొలం పూర్తిగా మాడిపోయిందని తమకు న్యాయం చేయాలనీ రైతు కోరారు.

## మండల కేంద్రంలో ఘనంగా మహిళా దినోత్సవం

*నరసింహుల పేట మార్చి 8 ప్రభాతవార్త*

మండల అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో తాసిల్దార్ రమేష్ బాబు ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను ఘనంగా శాలువాలతో సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబ భారంతో పాటు కార్యాలయంలో బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న మహిళామూర్తులు నేటి సమాజానికి దిశనిర్దేశంకులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ పి వి టీకా తో బాలికలకు భరోసా

### సూపరిండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు

*తొర్రూరు మార్చి 8 ప్రభాతవార్త*

క్యాన్సర్ ను నివారించడమే ప్రభుత్వ లక్ష ్యమని హెచ్ పి వి టీకా తో బాలికల ఆరోగ్యానికి భరోసా అని తొర్రూర్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పగడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు ఆదివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ దావకానలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 15 ఏళ్ల లోపు బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రారంభించారు ఈ సందర్భంగా 18 మంది బాలికలకు టీకాలు వేశారు టీకాలు తీసుకున్న బాలికలకు ముత్యాల గొలుసులు వైద్యులు బహుకరించారు అదేవిధంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ డాక్టర్లకు ఘనంగా శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూ హెచ్ పి వి టీకా ఖరీదు ప్రైవేట్ లో భారీగా ఉందని వయసును బట్టి రెండు మూడు రోజులుగా అందిస్తుండగా ఒక్కో డోసు ధర సుమారు మూడు వేలకు పైగా ఉండటంతో చాలామంది పేదలు స్వీకరించేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దృశ్య ప్రభుత్వం గమనించి ఉచితంగా టీకాలు అందిస్తుండటంతో పేద బాలికలకు ఉపశమనం లభించినట్లు అయిందన్నారు యుక్త వయసు బాలికల్లో గర్భాశయ ముఖద్వారా ర్భాశయ క్యాన్సర్ ను ఆదిలోనే కట్టడి చేసేందుకు ఈ టీకా ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ బానోత్ శంకర్,మండల వైద్యాధికారి నందనాదేవి వైద్యులు ప్రియాంక, మిరాజ్, మానస,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# తొర్రూరు వార్త

## మహిళల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం....

### లిటిల్ ఫ్లవర్ లో ఘనంగా ఫెర్వెల్ డే వేడుకలు....

### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

*తొర్రూరు మార్చి 7 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే లక్ష ్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని టిపిసిసి





ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు.ఆదివారం డివిజన్ కేంద్రంలోని వికాస్ హైస్కూల్,లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో ఫేర్వెల్ డే, మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఝాన్సీ రెడ్డి మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఆయా పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి,తాళ్ల పెల్లి రమేష్ గౌడ్ ల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలే లక్ష ్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. కోటిమంది మహిళలను కోటీశ్వరుని చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు, రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తదితర హామీలు ప్రభుత్వం నెరవేర్చిందని తెలిపారు.మహిళల సాధికారత ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగా మహిళా శక్తి క్యాంటీన్లను తీసుకువచ్చామని తెలిపారు. స్కూల్ యూనిఫాం లు కుట్టే బాధ్యత, అమ్మ పాఠశాలలు పనులు సైతం మహిళా సంఘాలకు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, ఆయా పాఠశాలల డైరెక్టర్లు రేగురి వెంకన్న, కె.వి.రెడ్డి, ఎర్ర సంపత్, పాఠశాలల ప్రిన్సిపల్ లు నాగేశ్వర్, నాగరాజు,వేణుమాధవ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### సర్పంచి పెదమాముల యాకయ్య

*నర్సింహులపేట మార్చి 8 ప్రభాత వార్త*

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని నర్సింహులపేట మండల కేంద్ర సర్పంచ్ పెదమాముల యాకయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు సంక్షేమం కోసం అనేక నిధులు కేటాయించి ఇటు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి లక్ష ్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఈ రోడ్డును బాగు చేయండి

## అధ్వాన్నంగా ఐటిడిఎ రోడ్డు తండాల వాసుల ఇబ్బందులు

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త

మూడు గిరిజన తండాలను కలుపుతూ నిర్మించిన ఆ రహదారి ఇప్పుడు పూర్తిగా అధ్వాన్నంగా మారిపోయింది. నిర్మించిన పదేళ్లకే దుల్లుదుల్లయి పోయిన ఈ రోడ్డు ఆయా తండాల ప్రజలకు అసౌకర్యంగా తయారైంది. కారణాలేవైనా పూర్తిగా రూపురేఖలు మారిపోయి కచ్చా రోడ్డుకన్నా అధ్వాన్నంగా ఉండి దుల్లుదుల్లయిన ఈ రోడ్డును పట్టించుకునే వారు లేక మూడు తండాల ప్రజలు అసహనానికి గురవుతున్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న ఐటిడిఎ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ధ్వంసమై పోతున్న ఈ రోడ్డుకు కనీసం మరమ్మతులు కూడా చేయించలేని పరిస్థితి ఆశ్చర్యాన్ని కలిగించక మానదు. పూర్తి నిర్లక్ష్యానికి గురవుతున్న ఈ రహదారి వివరాలిలా ఉన్నాయి. గూడూరు మేజర్ పంచాయతి పరిధిలోని కలకత్తతండా, భద్రుతండా, కేశ్వతండాలను జాతీయ రహదారికి కలుపుతూ (అప్పట్లో ఆర్అండ్‌బి) పదేళ్ల క్రితం ఐటిడిఎ నిధులతో బిటి రోడ్డు నిర్మించారు. లక్షలు వెచ్చించి నిర్మించిన ఈ బిటి రోడ్డు ఇప్పుడు ఇది బిటి రోడ్డేనా అనే విధంగా అధ్వాన్నంగా తయారైంది. బిటి మొత్తం లేచిపోయి కంకర తేలి గుంతలమయంగా మారింది. మండల కేంద్రానికి రావాలన్నా, పట్టణ ప్రాంతాలకు వెళ్లాలన్నా తండా వాసులు ఈ రోడ్డునే ఉపయోగిస్తారు. కూలీ చేసుకునే కుటుంబాల నుండి రైతు, ఉద్యోగ, రాజకీయ కుటుంబాలెన్నో ఈ తండాల్లో ఉన్నాయి. ప్రతి నిత్యం ద్విచక్రవాహనాలతో పాటు ఆటోలు, ట్రాక్టర్లు ఈ రోడ్డుపై విరివిగా తిరుగుతుంటాయి. ప్రజల రవాణా వ్యవస్థకు అసౌకర్యంగా తయారైన బిటి రోడ్డును పునరుద్ధరించే దిశగా ఐటిడిఎ దృష్టి సారించే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. గుంతలమయంగా మారిన రోడ్డుపై రాత్రి వేళల్లో కొంతమంది ద్విచక్రవాహనదారులు ప్రమాదానికి గురైన సంఘటనలు కూడా ఉన్నాయని తండావాసులు తెలిపారు. ఇలా తయారైన ఈ రహదారిని పట్టించుకోకుండా వదిలేయడం వల్ల అది ఇంకా ధ్వంసమైపోయి ప్రజల రవాణా అవసరాలకు పనికిరాకుండా పోయే పరిస్థితి ఏర్పడనుంది. ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డు దుస్థితిని పట్టించుకోవాలని తండావాసులు కోరుతున్నారు. అయితే మొన్నటి పంచాయతి ఎన్నికల్లో నలుగురు వార్డు సభ్యులు ఈ మూడు తండాల నుండే గెలిచి బాధ్యతలు చేపట్టడం విశేషం. వారైనా ఈ రోడ్డు దుస్థితిపై దృష్టి సారించి ఐటిడిఎ ద్వారా రోడ్డు పునరుద్దరణ కొరకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



## సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త

గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్ వాంకుడోతు సునితాకొమ్మాలునాయక్ ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈమేరకు గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో



ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయతి మహిళా వార్డు సభ్యులు, మహిళా సిబ్బంది, పలువురు పట్టణ మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుక జరిపారు. వారిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వాంకుడోతు మౌనిక, వాంకుడోతు జ్యోతి, గార్లపాటి శిరీష, పత్తెం వెంకన్న, డిసిసి కార్యదర్శి కొమ్మాలు, ఎండి రసూల్, సురేందర్, రాజేష్, షాజహాన్, స్వాతి పాల్గొన్నారు.

## జయపురం లో ఏప్రిల్ 11, 12 తేదీలలో సవర్ లచ్చమ్మ ఉత్సవాలు

నర్సింహులపేట, మార్చి 8, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం జయపురం గ్రామంలో ఏప్రిల్ 11, 12 శనివారం ఆదివారం రోజులలో సవర్ లచ్చమ్మ తల్లి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ మందుల యాకన్న ఉపసర్పంచ్ చుక్క వేణు తెలిపారు. సంప్రదాయబద్ధంగా 13 మంది పెద్దమనుషుల సమక్షంలో ఈ తేదీలను ఖరారు చేసినట్లు తెలిపారు 11వ తేదీన శనివారం గుడి అలంకరణ పూజలు నిర్వహించి 12వ తేదీన ఆదివారం మొక్కులు చెల్లించుకోవాలని ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందుల వెంకన్న (కుల పెద్దమనిషి) చుక్క మురళి (సారి కోళ్ల మేతరి) మందుల వెంకన్న, మందుల యాకుబ్, మందుల పరశురాములు, చుక్క అశోక్, చుక్క మధుసూదన్, నకిరేకంటి సుధాకర్, చుక్క నరేష్, చుక్క బిక్షం మందుల ఎల్లయ్య, మందుల రామ్మూర్తి, దారం వెంకట మల్లు, దుద్దేలా ఉప్పలయ్య, మందుల సమర, తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ గ్రామ సర్పంచ్ మోనిక కు సన్మానం

రేగొండ మార్చి 08 ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు కర్ణాకర్ రేగొండ గ్రామ సర్పంచ్ వారణాసి మోనికకు సన్మానం చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో మహిళా సర్పంచులకు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సర్పంచులు, కాంగ్రెస్ మహిళా నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఘనంగా మహిళా దినోత్సవం

గంగారం, మార్చి 8, ప్రభాతవార్త

గంగారం మండలంలో ప్రపంచ మహిళా దినోత్సవంను ఆదివారం పలు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా



సిబ్బందిని ఆయా అధికారులు ఘనంగా సన్మానించారు. రేపల్లెవాడ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలు పుల్సం రమాదేవిని పాఠశాల హెచ్ ఎం ముడిగ రామచందర్, ఉపాధ్యాయులు జెజ్జరి వెంకటేశ్వర్లు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ముడిగ రామచందర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, మహిళలు విద్య, విజ్ఞానం, రాజకీయాలు, క్రీడలు వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వివేకవర్ధినిలో యోగా శిబిరం

కేసముద్రం, మార్చి 8, ప్రభాతవార్త

కేసముద్రం శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం అంతర్ముఖ ఆనంద ఆరోగ్య యోగా శిబిరం నిర్వహించారు. విజయవాడకు చెందిన శ్రీ సత్యసాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో



ప్రముఖ యోగా గురువు భిక్షమయ్య పాల్గొని యోగ సాధన ప్రాముఖ్యతను వివరించారు. యోగ ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని, ప్రతిరోజూ యోగ సాధన చేయడం ద్వారా ఒత్తిడి, ఆందోళనలు తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని చెప్పారు. యోగ మనిషిని అంతర్ముఖంగా మార్చి ఆత్మవిశ్వాసాన్ని పెంపుతుందని అన్నారు. స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ యోగా శిబిరాన్ని నిర్వహించడంలో సహకరించిన నిర్వాహకులు చింతనూరి సతీష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామానికి మార్గదర్శిఇక లేరు .

### గంగాదేవి పల్లి గర్వకారణము ఇకరారు.

గీసుగొండ ప్రభాతవార్త

.భారతదేశంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా గంగదేవిపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు, గ్రామాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి ఈరోజు గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూయడం తీవ్ర విషాదం.ఒక సాధారణ గ్రామాన్ని దేశం మొత్తం చూసేలా చేసిన దూరదృష్టి నాయకుడు ఆయన. వీరి నాయకత్వంలో గంగదేవిపల్లి గ్రామం దేశానికి ఆదర్శ గ్రామంగా నిలిచింది.గ్రామాభివృద్ధి ఎలా ఉండాలో దేశానికి చూపించిన గొప్ప వ్యక్తి ఆయన. మోడీ ప్రస్తావన – ప్రత్యేక హైలైట్ దేశ ప్రధాని కూడా ప్రశంసించిన గ్రామనేత..గంగదేవిపల్లి గ్రామం సాధించిన అభివృద్ధిని చూసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా ప్రశంసించారు"మన్ కి బాత్" కార్యక్రమంలో గంగదేవిపల్లి గ్రామాన్ని ప్రస్తావిస్తూ గ్రామాభివృద్ధి నమూనాను దేశానికి ఆదర్శంగా పేర్కొన్నారు.అంతేకాదు ఢిల్లీలో జరిగినసంసద్ ఆదర్శ గ్రామ యోజన ప్రారంభ కార్యక్రమానికి గంగదేవిపల్లి ప్రతినిధులతో పాటు రాజమౌళి గారిని ప్రత్యేకంగా ఆహ్వానించడంఆయన సేవలకు దక్కిన గొప్ప గౌరవం. భావోద్వేగ ముగింపు ప్రపంచం నలుమూలల నుంచి అధికారులు, ప్రతినిధులు గంగదేవిపల్లి గ్రామాన్ని అధ్యయనం చేయడానికి రావడం ఆయన విజన్‌కు నిదర్శనం.ఒక చిన్న గ్రామాన్నిదేశానికి – ప్రపంచానికి పరిచయం చేసిన మహోనుభావుడు కూసం రాజమౌళి గారు.ఈ రోజు ఆయన లేరన్న వాగ్గంగదేవిపల్లి గ్రామానికి మాత్రమే కాదు.. గ్రామాభివృద్ధి కోసం కృషి చేసే ప్రతి ఒక్క నాయకునికితీరని లోటు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: మార్చి 8 (ప్రభాతవార్త)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఎల్కతుర్తి వానవిహార్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాతురి చంద్రమౌళి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. మహిళల గౌరవం, భద్రత, సమాన హక్కులు సమాజంలో మరింత బలపడాలని ఆకాంక్షి ంచారు. మహిళల సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ సంతోషకరమైన, స్ఫూర్తిదాయకమైన భవిష్యత్తు



కలగాలని ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షులు చిర్ర ఉదయచందర్, రామోజు సతీష్ చారి, ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి సదా నిరంజన్, కోశాధికారి కందుకూరి మహేశ్వరాచారి, కార్యదర్శులు కొలిపాక శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి నల్లా రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులు బొంకూరి వంశీ, కర్రె తిరుపతి, నరేష్ బెజ్జంకి, ఎర్రోల్ల రాజబాబు, అడ్డూరి అనిల్, అంబాలా ప్రవీణ్, సభ్యులు ఎర్రోల్ల సతీష్, చిలుములా ప్రమోద్, కంచెర్ల సదానందం, అడ్డూరి శ్రీకాంత్, సుద్దాల జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**భీమదేవరపల్లి: మార్చి 8 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి గ్రామపంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర అమోఘం, మహిళలు తలుచుకుంటే ఎంతటి కార్యాన్నైనా అవలీలగా సాధించగలరని మహిళలు అన్ని రంగాలలో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు అని అన్నారు. స్త్రీ లేకుంటే జననం లేదు, స్త్రీ లేకుంటే గమనం లేదు, స్త్రీ లేకుంటే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేకుంటే సృష్టే లేదు అని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి సేవలు అందించే మహిళలకి శాలువాతో సన్మానించడం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరంఐలయ్య ,సెక్రెటరీ రాజు వార్డు మెంబర్లు ప్రేమలత, లలితా , విజయ ,సంధ్య ,వెంకటేశ్వర్లు, శ్యామ్, ఏఎన్ఎం రూప, ఆశవర్కర్లు స్వరూప, శ్యామల, వివో లు రాణి , కవిత, మహిళా సంఘాల అధ్యక్షులు రాణి, లక్ష్మీ ౖ, అంగన్వాడి ఆయమ్మ ఐలమ్మ, మహేశ్వరి, గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

## నారాయణ లో ఘనంగా ఎస్.ఎల్.సి కార్యక్రమం

**కాజీపేట్ మార్చి08(ప్రభాత వార్త)**

కాజీపేట్ లో ఉన్న నారాయణ విద్యలయంలో ఘనంగాఎస్.ఎల్.సి కార్యక్రమంజరిగాయి, ప్రిన్సిపల్, వి.అలేఖ్య తెలిపారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వరంగల్ జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్, రిజ్వానాఇమ్రాన్, మాట్లాడుతూ. విద్యార్థులు తమ నేతృత్వంలో సమావేశం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యర్థులు తమ పురోగతి పాఠశాలలో నేర్చుకున్న అంశాలను తల్లిద ండ్రులకు, వివరించేఅవకాశం, కలుగుతుందన్నారు, మాట్లాడే నైపుణ్యలు, ఆత్మ విశ్వసం పెంపొందించేందుకు మంచి అవకాశం అన్నారు. అనంతరం ఆర్ అండ్ డి సంగీతంమాట్లాడుతూ. విద్యర్థులు తమ తరగతి గదులను అలంకర్ణ చేసి ఏడాది మొత్తం నేర్చుకున్న విషయాలని వివిధ రూపాలలో ప్రదర్శించే అవకాశంఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డి సంగీత, డి.జి.ఎం. రిజ్వానాఇమ్రాన్, ప్రిన్సిపల్ వి.అలేఖ్య, అకాడమిక్ డిన్ రాజశేఖర్, కో ఆర్డినేటర్స్ సాయి కృష్ణ, శ్యామల, శిరీష, వైస్ ప్రిన్సిపల్స్ అనూష, కరుణశ్రీ ఉపధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గున్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజే త

**శాయంపేట, మార్చి 8 (ప్రభాతవార్త):**



శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన బుర్రి సాంబయ్య, మహమ్మద్ యాకూమియా ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో పత్తిపాక గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తుడుం రాజు ఆదివారం వార్డ్ సభ్యులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నాలిక వీర ప్రతాప్, పోతుగంటి ప్రమీల సారయ్య, గజ్జి రాజు, అంకేశ్వరం సాయిలక్ష్మి ౖ మొగిలి, కోడిమాల మహేందర్, గజ్జి రమేష్, గడ్డమీది హరతి కర్ణాకర్, ఐరబోయిన స్వప్న రాజు, కందగట్ల ప్రవీణ్ కుమార్, తుడుం స్రవంతి రాజు, పోతుగంటి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ కార్పొరేటర్,తోట్ల.రాజు యాదవ్

**కాజీపేట్ మార్చి08(ప్రభాతవార్త)**



వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ కూతురు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ కార్పొరేటర్, తోట్ల. రాజు యాదవ్ ,బీజేపీ జిల్లా నాయకులు, పొనగోటి. వెంకట్ రావు, కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం

**పరకాల మార్చి 8 (ప్రభాతవార్త )**



పరకాల ప్రొహిబిషనరీ అండ్ ఎక్సైజ్ స్టేషన్ లో వివిధ నేరాల పై పట్టుబడిన వాహనాలను మంగళ వారం వేలం నిర్వహించ నున్నట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. పరకాల ప్రొహిబిషనరీ అం డ్ ఎక్సైజ్ స్టేషన్లో వాహనాలను జిల్లా ప్రొహిబిషనరీ అండ్ ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ ఆదేశాల మేరకు ఈ నెల 10న ఉదయం 11:00 గంటలకు వేలం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆసక్తి కలిగినవారు పరకాల ప్రొహిబిషనరీ అండ్ఎక్సైజ్ స్టేషన్ లో వాహనం అప్ సెట్ ప్రైస్ పై 50 శాతం డిపాజిట్ గా చెల్లించి వేలం లో పాల్గొనాలని పరకాల ఎక్సైజ్ సీఐ పి తాతాజీ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే,కేఆర్.నాగరాజు



**కాజీపేట్ మార్చి08(ప్రభాత వార్త)**

మడికొండ రెడ్డి కన్వెన్షన్ హాల్ నందు వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, సీనియర్ న్యాయవాది, నిమ్మాని. శేఖర్ రావు విజయ కుమారి, కుమార్తె, అశ్విత, ప్రదీప్ లవివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట, నియోజకవర్గ, ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్అధికారి, కేఆర్. నాగరాజు, భూపాలపల్లి, ఎమ్మెల్యే, గండ్ర. సత్యనారాయ ణ రావు, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేట సర్కిల్లో దీర్ఘకాలంగా ఆస్తి పన్ను చెల్లించలేదని గృహం సీజ్

**కాజీపేట్ మార్చి08(ప్రభాత వార్త)**

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో దీర్ఘకాలంగా ఆస్తి పన్ను చెల్లించని గృహాలపై అధికారులు కొరడా ఝులిపించారు. జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆదేశాల మేరకు ఖాజీపేట సర్కిల్లో పన్ను బకాయి ఉన్న ఒక గృహాన్ని డిప్యూటీ కమిషనర్ బి.ర్రు. శ్రీనివాస్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయమాట్లాడుతూ పదేపదే నోటీసులు ఇచ్చినా స్పందించని మొండి బకాయిదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.



## కొండేటి.శ్రీధర్ కుమార్తె వివాహంలో వేడుకలలో పాల్గొన్న జంగా.రాఘవరెడ్డి



**కాజీపేట్ మార్చి08(ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్, చైర్మన్, జంగా. రాఘవరెడ్డి ఎస్.వి కన్వెన్షన్లో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి. శ్రీధర్ కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరులకు వారి వైవాహిక జీవితం, సంతోషం, ఆరోగ్యం సంపదతో నిండి ఉండాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలకు హాజరైజంగా. రాఘవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ఉపాధి హామీ పనులపై గ్రామ సభ.

**శాయంపేట, మార్చి 8 (ప్రభాతవార్త)**



:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎన్ఆర్ఈజీఎస్) పనులపై తహరాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కుక్కల సరోజన ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో ఫణి చంద్ర హాజరై మాట్లాడుతూ గ్రామంలో చేపట్టనున్న ఉపాధి హామీ పనుల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. అలాగే పనులు పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరాన్ని సూచించారు. గ్రామంలో పరిశుభ్రత నిర్వహణలో భాగంగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చలి వాగు ప్రాజెక్ట్ డైరెక్టర్ కుక్కల తిరుపతి, పంచాయతీ కార్యదర్శి అజయ్, ఉపసర్పంచ్ రావుల శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ ముక్కెర రమేష్, గ్రామ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గౌడ ఉద్యోగుల మహిళా దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి, మార్చి 08, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గౌడ మహిళా ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గౌడ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ... భయం లేని నిర్భయ లెన్నోస్తే ఏమి లాభమని, మహిళలు ఈ సృష్టిలో సగమై, అపారమైన తెలివితేటలు వారి సొంతమై, కుటుంబ వ్యవస్థకు మూల స్తంభమై , పాలనా దక్షత వారి స్వభావసిద్ధమై, ఓర్పుకు ప్రతీకగా , ప్రేమకు ప్రతిరూపంగా, అవసరమైనప్పుడు ఖడ్గం పట్టే వీరవనితగా , కలం పట్టే గురువుగా , కర్రపట్టే రక్షక బటు రాలిగా, తుపాకీ పట్టే పోలీసుగా, తీర్పులిచ్చే న్యాయమూర్తిగా, రాజ్యాన్నేలే రాణిగా , సర్వ అవతారాల స్వరూపిణై.... ఈ జగత్తుని ముందుకు నడిపిస్తున్నా.... మహిళలందరికీ.... వృత్తి ఉద్యోగాన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని మహిళా భద్రతకు , వారి విజయాల రక్షణకు, హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ మహిళా ఉద్యోగ నాయకురాల్లు నల్లగోని జ్యోతిగౌడ్ , గజర్ల సరితగౌడ్, మాచర్ల రజీతగౌడ్, తోడేటి భవాని గౌడ్, విస్సీగౌడ్, బండి వనిత గౌడ్, స్వరూప గౌడ్, శైలజాగౌడ్, రేణుక గౌడ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

## అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టించే శక్తి స్త్రీలకి ఉంది

భూపాలపల్లి, మార్చి 08, ప్రభాతవార్త



జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టించే మహాశక్తి స్త్రీకి ఉందని, ఆమె సాధికారతే సమానత్వపు సమాజానికి నిజమైన దారి అని అన్నారు,ఈ సందర్భంగా స్త్రీ మూర్తుల అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం గ్రంథాలయ మహిళ సిబ్బందినీ మరియు గ్రంథాలయానికి వచ్చి చదువుకునే మహిళా పాఠకులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తిరుపతి రెడ్డి, లైబ్రేరియన్ రాణి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

భూపాలపల్లి, మార్చి 08, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భూపాలపల్లి డిపోలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిపో బస్సుల్లో తరచుగా ప్రయాణం చేసే మహిళా ప్రయాణికురాలు రాజేశ్వరిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినుల కోసం వివిధ రకాల ఆటలు, క్విజ్ కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల డిపో మేనేజర్ బహుమతులు అందజేశారు. అలాగే భూపాలపల్లి మెకానికల్ ఇంచార్జి మరియు ఇతర సిబ్బంది పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. మహిళల సేవలు మరియు వారి పాత్ర సమాజంలో ఎంతో గొప్పదని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

## సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం

భూపాలపల్లి, మార్చి 08, ప్రభాతవా ర్త

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా అభివృద్ధి ప్రదాత నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళల సాధికారత కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధి మరియు ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారు విద్య, ఉద్యోగాలు మరియు ఇతర అవసరాల కోసం సులభంగా ప్రయాణించే అవకాశం కలిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే సౌర శక్తి వినియోగాన్ని ప్రోత్స హించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు గృహాలు నిర్మించి, వాటిని మహిళల



పేర్లపై నమోదు చేయడం ద్వారా మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్స్, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాయకులు మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసి వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## ముగిసిన పోలీసుల స్పోర్ట్స్ మీట్

భూపాలపల్లి, మార్చి 08, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమం భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యా లయంలో ఘనంగా జరిగింది. ముగింపులో భాగంగా తగ్గ ఫర్ ఆటను నిర్వహించడం జరిగింది. దానికి ఎస్పీ టాస్ వేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ హాజరై క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన పోలీస్ సిబ్బందికి సబ్ కలెక్టర్, ఎస్పీ, అడిషనల్ ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించడానికి దోహదపడతాయని తెలిపారు. విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే పోలీస్ సిబ్బందికి ఇటువంటి క్రీడా పోటీలు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది నిత్యం విధి నిర్వహణలో భాగంగా అధిక ఒత్తిడిని ఎదుర్కొంటారని, ఆ ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా చెడు అలవాట్లకు దూరంగా ఉంచి మంచి మార్గంలో నడిపించడం పోలీస్ శాఖ బాధ్యతగా ఉందన్నారు. జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడల్లో ట్రాక్ ఈవెంట్స్‌తో పాటు వాలీబాల్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ తదితర క్రీడలు నిర్వహించగా పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 10న విద్యుత్ కార్మికుల మహా ధర్నాను విజయవంతం చేయండి

మొగుళ్లపల్లి, మార్చి 08 , ప్రభాత వార్త:

ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ లోని ఎన్పిడిసిఎల్ మింట్ కాంపౌండ్ జరిగే మహా ధర్నాను ఆన్ మ్యాండ్ కార్మికులు విజయవంతం చేయాలని తెలంగాణ విద్యుత్ ఆన్ మ్యాండ్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్ గౌడ్లుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్పిడిసిఎల్ పరిధిలో పనిచేస్తున్న సుమారు 1400 మంది ఆన్ మ్యాండ్ కార్మికులు చాలి చాలని జీతాలతో పని చేస్తున్నారని వారిని సంస్థలో విలీనం చేయాలన్నారు.ఆన్ మ్యాండ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి పర్మినెంట్ చేయాలని ప్రభుత్వానికి, యాజమాన్యానికి వినతి పత్రాలు ఇచ్చిన



స్పందించడం లేదని టీజీ ఎన్పీడీసీఎల్ మేనేజమెంట్ 2017లో ఆన్ మ్యాండ్, కట్టర్గా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్గా గుర్తించారని ఎన్పీడీసీఎల్ లో మాత్రం ఆన్ మ్యాండ్ కార్మికులను ఆర్టిజన్గా గుర్తించడం లేదని అందుకే విద్యుత్ శాఖలో ఉన్నటువంటి 9ట్రేడ్ సంఘాలలో ఉన్న ఆర్టిజన్, ఆన్మ్యాండ్, స్పాట్ బిల్డర్ కార్మికులు ఒక తాటిపైకి వచ్చి టీవీఏఈ జెఏసిగా ఏర్పడి కార్మికుల సమస్యల మీద పోరాడాలని నిర్ణయించడం జరిగిందని అప్పటికి యాజమాన్యం. ప్రభుత్వం స్పందించని ఎడల అదే రోజు మన సమస్యల పైన సమ్మె నోటీస్ కూడా ఇవ్వడం జరుగుతుందని కార్మికులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కార్మికులను కోరారు.

## రైతులకు అవగాహన సదస్సు...

మొగుళ్లపల్లి, మార్చి 08 , ప్రభాత వార్త:

ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు రంగాపురంలోని రైతు వేదికలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి వాల్యనాయక్ మాట్లాడుతూ అధికారులు రైతులకు సహకార సంఘాల ప్రాధాన్యం, నాబార్డ్ పథకాల ప్రయోజనాలు, మరియు వ్యవసాయ అభివృద్ధి అవకాశాలపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులలో అవగాహన పెంపొందించడమే కాకుండా, సహకార సంఘాల ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించేందుకు మార్గదర్శకత్వం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వాల్య నాయక్, నాబార్డ్ జిల్లా




అభివృద్ధి మేనేజర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ సర్సింగరావు. సొసైటీ సిఈఓ అప్పం సాగర్, సహకార సంఘ సభ్యులు, మాజీ డైరెక్టర్లు మరియు రైతులు హాజరయ్యారు.

## పెద్దకాపర్తిలో లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం

చిట్యాల రూరల్, మార్చి 08, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో లోవోల్టేజ్ సమస్య కారణంగా గ్రామంలో తరచుగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను సర్పంచ్ కాటం వెంకటేశం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో కెపాసిటర్లను బిగించి లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం మరియు విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు కురు యాదయ్య, మర్రి హరీష్ రెడ్డి, ఆనగంటి పూజ నరేష్, ఏదుల్ల రామిరెడ్డి, విద్యుత్ శాఖ సిబ్బంది శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రవినాయక్ జన్మదిన వేడుకలు

బయ్యారం,మార్చి8,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రానికి చెందిన సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భుక్యరవి జన్మదిన వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బయ్యారం మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, సేవాలాల్‌సేన లంబాడ జాతి అభ్యున్నతికి విశేష సేవలందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంగోతు శ్రీకాంత్‌నాయక్, వల్లెపల్లి కపిల్, కొరెరె వెంకన్న, నరేష్‌నాయక్, అజ్మీర శ్రీకాంత్‌నాయక్, మౌలానా, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం త్రికుటేశ్వరాలయ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు దిగ్విజయం

భీమదేవరపల్లి: మార్చి 8 (ప్రభాతవార్త)



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో వెలసిన చారిత్రక శ్రీ త్రికుటేశ్వర ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు ఆదివారం భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా ముగిశాయి. సిద్ధాశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర్ మహారాజ్ దివ్య పర్యవేక్షణలో మూడు రోజుల పాటు జరిగిన ఈ ఆధ్యాత్మిక క్రతువు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠతో సంపూర్ణమైంది. ఆదివారం ఉదయం వేద పండితులు గర్భన్యాస పూజను శాస్త్రోక్తంగా నిర్వహించి, అనంతరం నిర్ణయించిన శుభ ముహూర్తమున విగ్రహ ప్రతిష్ఠ మరియు కుంభ ప్రోక్షణ కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేశారు. సిద్దేశ్వర్ మహారాజ్ స్వయంగా యాగశాల పూజల్లో పాల్గొని ప్రతిష్ఠా మూర్తులకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ కాకతీయ క్షేత్రం పునరుద్ధరణ కావడంతో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు. ప్రతిష్ఠా కార్యక్రమం అనంతరం నిర్వహించిన లక్ష్మీ నారాయణ ధాత్రీ నారాయణ కళ్యాణోత్సవం భక్తులకు కనువిందు చేసింది. పీఠాధిపతి సిద్దేశ్వర్ మహారాజ్ భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తూ, ధర్మ రక్షణలో ఆలయాల పాత్రను వివరించి ప్రసాద వితరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఏనుగు వెంకట సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయగా, భారీ ఎత్తున జరిగిన అన్నప్రసాద వితరణతో వేడుకలు ముగిశాయి. ఈ చారిత్రక ఘట్టంతో ముత్తారం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

# పంచాయతీ కార్మికుల వేతనాలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలను రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని కొడిమ్యాల మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్న గ్రామపంచాయతీలు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆయన తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

సర్పంచ్ మంతెన చంటి

రామగిరి ప్రభాతవార్త:



మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని ముఖ్యంగా గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని బేగంపేట గ్రామ సర్పంచ్ మంతెన చంటి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం రామగిరి మండలం బేగంపేట గ్రామంలో మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఐకెపి సీసీలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు మరియు గ్రామ మహిళా సిబ్బందిని శాలువాలు కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ వార్డు సభ్యుడు గర్రెపల్లి ప్రశాంత్ గ్రామ ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

# దరియాపూర్ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు గడువు పెంపు

ఈ నెల 10 వరకు అవకాశం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు గడువును పొడిగించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ నెల 10వ తేదీలోపు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19, 2026న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. విద్యార్థుల సౌకర్యార్థం గోదావరిఖని, పెద్దపల్లి బస్టాండ్‌ల నుండి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మహిళలే సమాజానికి శక్తి వనరులు

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

మహిళలే సమాజానికి శక్తి వనరులని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో త్రినేత్ర పంక్షన్ హాల్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు, వివిధ క్రీడాంశాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. విజేతలను, పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలను ఆయన అభినందించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని, వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాజు, వైస్ ఛైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, వైద్యులు, మహిళలు పాల్గొన్నారు.

# గార్లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గార్ల, మార్చి8,ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ గంగావత్ రాంసింగ్‌నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, డ్వాక్రా గ్రూపు మహిళలు, మాజీ సొసైటి డైరెక్టర్, గ్రామపంచాయతీకి సంబంధించిన మహిళలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివ, వార్డు సభ్యులు హరిప్రసాద్, బాలు, సాయికుమార్, జ్యోతి, స్వాతి, శోభ, నాగమణి, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



స్వప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా మండలంలోని చిలువకోడూరులో గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వం లో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవిరాజ్, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

మహబూబాబాద్ టౌన్,మార్చి8,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సిపిఎస్ జిల్లా అధ్యక్షుడు నాగముణి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మురళినాయక్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఆవునూరి రవి, ముబీన్ అహ్మద్, మహ్మద్ రఫీక్, కొప్పుల నాగరాజు, దస్తగిరి, వీరన్న, మేకల కుమార్, రమేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

గార్ల,మార్చి8,ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని ఐతపు మంగపతిరావు భవన్‌లో ఐద్వా ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మల్లెల నాగమణి అధ్యక్షతన మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత పాల్గొని మహిళల ఖ్యాతి గురించి కొనియాడారు. అనంతరం కందునూరి అనంతలక్ష్మిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మ, సుజాత, ఉమావతి, కేస్లీ, శ్రీలక్ష్మి, కమల, నీలమ్మ, జ్యోతి, రాణి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.